అన్నను హతమార్చిన తమ్ముడు

సహకరించిన కుటుంబ సభ్యులు

7 లో




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 15 | డిసెంబర్ | 2024 | పేజీలు : 19






# ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు

- పేద కుటుంబాల పిల్లల బాధ్యత ప్రభుత్వానిదే
- విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే గండ్ర




భూపాలపల్లి సూర్య ప్రతినిధి/గణపురం రూరల్, డిసెంబర్ 14 మేజర్ న్యూస్: ఇది చరిత్రలో నిలిచిపోయే రోజని తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రత్యేక కృషి చేస్తుందని రాష్ట్ర వ్యాప్తంగా నాణ్యత ప్రమాణాలు ఉండాలని, యూనిఫామ్ గా ఉండే విధంగా అన్ని హాస్టల్స్ లో ఒకే విధమైన ఆహారం అందజేసే డైట్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించినట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,లు అన్నారు. శనివారం గణపురం మండలం గాంధీనగర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహంలో మంత్రులు మిగతా 2లో..

## విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేసిన మంత్రులు



గణపురం, డిసెంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలల్లో డైట్ మార్పు మెనూ కాస్మోటిక్ పర్సంటేజీ పెంపు సందర్భంగా శనివారం మిగతా 8లో..



## గ్రూప్ -2 కు పకడ్బందీ ఏర్పాట్లు

- సిసి కెమెరాల నిఘా నీడలో పరీక్షల నిర్వహణ
- నిమిషం ఆలస్యమైనా పరీక్షలకు నో ఎంట్రీ
- పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలి
- పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

4 లో

జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ లో 51 64, హనుమకొండలో 64 21 కేసులపరిష్కారం

2017లో విడిపోయి లోక్ అదాలత్‌లో ఒకటైన జంట

8 లో



## పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం

- నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలి
- ఆరోగ్య,విద్య తెలంగాణగా రూపొందిస్తాం
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో పాఠశాల
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- సంక్షేమ హాస్టల్లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభం



మరిపెడ,డిసెంబర్ 14,మేజర్ న్యూస్(సూర్య):రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటయ్యాకా బడుగు, బలహీన వర్గాలకు చేయూత అందిస్తున్నామని,ఆర్థిక సంక్షోభాన్ని భరిస్తూ ప్రజలకు అనేక సంక్షేమాలు అందిస్తున్నామని రాష్ట్ర రెవిన్యూ,హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శనివారం సంక్షేమ హాస్టల్ లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభోత్సవంలో భాగంగా శనివారం మరిపెడ మండలంలోని పలు వసతి గృహాలలో ప్రభుత్వ విప్, డోర్నకల్ మిగతా 8లో..

# ఇది చరిత్రలో నిలిచిపోయే రోజు




మొదటి పేజీ తరువాయి..

దుద్దిల్ల శ్రీధర్ బాబు దామోదర్ రాజనర్సింహ, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి నూతన డైట్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా హాస్టల్లో ఉంటున్న విద్యార్థినిలకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మన ఆరోగ్యం రాష్ట్ర ప్రజల ఆరోగ్యం బాగుండాలని అనేక కార్యక్రమాలు చేపడతున్నామని తెలిపారు. ప్రభుత్వం చదువుకు, విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. బాగా చదువుకోవాలని అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఇంగ్లీష్ బాగా మాట్లాడుతున్నారని,తల్లిదండ్రులు పిల్లలు ఇంగ్లీష్ మాట్లాడుతుంటే ఎంతో సంతోషిస్తున్నారని తెలిపారు. మేము చదువుకోలేకపోయిన మా పిల్లలు బాగా చదవుకుంటున్నారని, భవిష్యత్తులో పెద్ద ఉద్యోగాలు సాధిస్తారని ఆశతో ఉన్నారని తెలిపారు. ఆ ప్రయత్నంలో భాగంగానే ప్రభుత్వం పిల్లల బంగారు భవిష్యత్తుకు ఆలోచన చేసి ఎలాంటి ఇబ్బంది లేకుండా చదువుతోపాటు ఆహారానికి సంబంధించిన విషయంలో నాణ్యత తక్కువ కాకుండా ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం యూనిఫామ్ గా డైట్ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. పౌష్టికాహారానికి సంబంధించి గడిచిన పది సంవత్సరాల కాలంలో డైట్ చార్జీలు పెంచలేదని తెలిపారు.గత డైట్ చార్జీలకు కూరగాయలు, పాలు, నిత్యావసర వస్తువులు మార్కెట్ ధరలకు అనుగుణంగా పెంచలేదని కానీ తమ ప్రభుత్వం పిల్లలు ఉజ్వల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. విద్యా, వైద్యం తో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను అందుబాటులోకి తెచ్చి విద్యార్థులు అందరూ ఒకే చోట చదువుకునే విధంగా చర్యలు చేపట్టనున్నామని తెలిపారు. ప్రవేటు పాఠశాలలో లేని సౌకర్యాలు, సదుపాయాలు కల్పించాలని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రతి నియోజకవర్గంలో నిర్మించబోతున్నట్లు తెలిపారు.తల్లిదండ్రులు కష్టపడి కూలి, వ్యవసాయ పనులు చేకుంటున్నారని, పిల్లలు హాస్టల్లో ఉంటే ప్రభుత్వ చూసుకుంటుందని నమ్మకం ఉందని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మీ పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ తాపత్రయం పిల్లలకు నాణ్యమైన భోజనం అందించేందుకు ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టామని తెలిపారు.యావత్ రాష్ట్రంలో అన్ని గురుకులాలు, సంక్షేమ హాస్టల్లో పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు డైట్ ప్లాన్ రూపొందించినట్లు తెలిపారు. పిల్లలు ఎదగాలి, శారీరకంగా బలంగా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. నెలకు ఆరుసార్లు మాంసాహారంతో కూడిన ఆహారంతో పాటు మెనూలో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతోనే డైట్ అమలు చేయడం జరుగుతుందన్నారు ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. పేద కుటుంబాల విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్యను, హాస్టల్ సౌకర్యాలు, భోజన సౌకర్యాలు మేలైన రీతిలో కల్పించేందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకున్నట్లు తెలిపారు. పేద కుటుంబాల పిల్లలను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మంత్రులు మీకున్న సౌకర్యాలు, భోజన వసతులు పిల్లలకు అందించాలనే నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. అధికారులు తరచుగా హాస్టళ్ల తనిఖీ చేస్తూ విద్యా, సౌకర్యాలు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు.శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు డైట్ చార్జీలు 40 శాతం పెంచినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధంగా ఉండేవిధంగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. విద్యార్థులతో భోజనం చేసి నూతన డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. గత 10 సంవత్సరాలు డైట్ చార్జీలు పెంచకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కాస్మోటిక్ చార్జీలను రెండు వందల శాతం పెంచినట్లు తెలిపారు. పిల్లలు భవిష్యత్తు కొసం రాష్ట్ర ప్రభుత్వం చార్జీలు పెంచడమే కాకుండా నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.రాబోవు తరాల తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి శైలజ, ఆర్డీవో మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.









## శాయంపేట ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన పరమేష్



శాయంపేట,డిసెంబర్ 14,( సూర్య న్యూస్ ): శాయంపేట ఎస్ఐగా జక్కుల పరమేష్ శనివారం బాధ్య తలను స్వీకరించారు. ఇంతకుముందు ఆత్మకూరు ఎస్ఐగా పని చేస్తున్న పరమేష్ బదిలీల్లో భాగంగా శా యంపేట పోలీస్ స్టేషన్ కు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ప్రు ప్రమోద్ కుమార్ సిసిఎస్ కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఎస్ఐ జక్కుల పరమేష్ మాట్లాడు తూ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా ఉంటూ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు.

## ముకుందా జ్యూవెలరీ షాపు ను ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ డిసెంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధి లోని హనుమకొండ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన ముకుందా జ్యూవెలరీ షోరూం ను శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాణిజ్య వ్యాపార లకు హనుమకొండ నగరం వేదికగా నిలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ముకుంద జ్యూవెలరీ యాజమాన్యానికి ప్రత్యేకంగా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.









## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

### శ్రీ నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ




గణపురం రూరల్,డిసెంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సాంఘిక వారోత్సవాలను పురస్కరించుకొని శ్రీ నారాయణ హైస్కూల్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కవర్, బ్యాగులను , నిషేధించాలని గణపురం మండల కేంద్రంలో విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ నుంచి పెట్రోల్ పంపు వరకు ర్యాలీ కొనసాగింది ప్లాస్టిక్ను నివారించి మన మాతృభూమిని కాపాడుకోవడంపై చిన్నారులు బ్రోచర్లను పంపిణీ చేశారు. భూమిని కాపాడండి, మన ప్రాణాలను కాపాడండి అంటూ నినాదాలు చేశారు. ప్రజలు, దుకాణదారులు తమ దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలోచైర్మన్ రవి, కరస్పాండెంట్ భానుచందర్, ప్రిన్సిపల్ స్రవంతి, సిబ్బంది చారి, కార్తీక్, రాజేష్, యాకుబ్ బాషా, రాజమల్లు, నర్సయ్య విద్యార్థి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## రామప్పలో విద్యార్థుల సందడి



వెంకటాపూర్(రామప్ప) డిసెంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : పాలంపేట లో గల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయాన్ని శనివారం వివిధ జిల్లాల నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో సందర్శించారు. విద్యాలయ విద్యార్థులతో రామప్ప దేవాలయం సందడిగా మారింది. విద్యార్థులకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు ,ఆశీర్వచనాలు వారికి అంద జేశారు. అనంతరం టూరిజం గైడ్ విజయ్ ఆలయ చరిత్రను వారికి వివరించారు. వారి వెంట ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



### కర్రెవాని గుంపు గ్రామంలో

# కమ్యూనిటీ పోలీస్ ప్రోగ్రాం

### వెంకటాపురం మండల సిఐ బండారి కుమార్

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 14 సూర్యా మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల సిఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో కర్రివాని గుంపు గ్రామాన్ని సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా కర్రివాని గ్రామస్తులకు 50 ఉలెన్ దుప్పట్లు 2 వాలీబాల్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. సీఐ మాట్లాడుతూ గ్రామస్తులతో అనుమానిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దని, కొత్తవ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు యువత గంజాయి అక్రమరవాణాకు పాల్పడడం, మత్తుపదార్థాల వినియోగించే వారిని ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ బండారి కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతిరావు , సివిల్ సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.







## ఎమ్మెల్యే గండ్ర కు కృతజ్ఞతలు తెలిపిన వెజ్ బోర్డ్అడ్వైజరి సభ్యులు చంద్ర ప్రకాష్

శాయంపేట, డిసెంబర్ 14,(సూర్య న్యూస్ ) : తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్ గా నియామకమైన మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. తన నియామకానికి సహకరించినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందగట్ల రవి, మాజీ ఎంపిటిసి కొమ్ముల భాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదు నాగరాజు, నాయకులు బాసాని లక్ష్మీనారాయణ, మారపల్లి పీటర్, సింగరికొండ రమేష్ గుప్తా పాల్గొన్నారు.



# ప్రభుత్వ మెనూతో హాస్టల్ విద్యార్థులకు ఊరట

### నూతన డైట్ మెనూ ఆవిష్కరించిన ప్రత్యేక అధికారి మరియన్న,తాసిల్దార్ రాజు

నెల్లికుదురు డిసెంబర్ 14 మేజర్ న్యూస్(సూర్య): వరుసగా హాస్టల్లలో జరుగుతున్నఫుడ్ పాయిజన్ తోవిద్యార్థులు హాస్టల్లో ఉండడానికి భయభ్రాంతులకు గురవుతున్న సమయంలోరాష్ట్ర ప్రభుత్వమెనూ పెంచడంతో విద్యార్థులకు ఊరట లభించింది అని చెప్పుకోవచ్చు.శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలోప్రభుత్వం మెనూపై40% పెంపునుహర్షిస్తూ ఎస్సీ హాస్టల్ వార్డెన్ నరేష్ ఆధ్వర్యంలోప్రత్యేక అధికారిమరియన్న,తాసిల్దార్ కోడిచింతల రాజు రాష్ట్ర ప్రభుత్వం అందించేడైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు





ప్రారంభోత్సవంలో కామన్ డైట్ ను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటుగా నాణ్యమైన ఆహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా మెనూను 40 శాతం పెంచిందని దానిని సద్వినియోగం చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్నిఅందించాలని అన్నారు. హాస్టల్లోని వంటశాలనుపరిశుభ్రంగా ఉంచడంతో ,ఆహారం పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటూ నాణ్యమైన విద్యను అభ్యసిస్తూ,నాణ్యమైన ఆహారాన్ని తీసుకుంటూ భవిష్యత్తులో ముందుకు ఎదగాలనిఅన్నారు.హాస్టల్లోని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు.అనంతరం విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలోవిద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుంది

### ప్రభుత్వానికి విద్య వైద్యం రెండు కళ్ళ లాంటివి

### సింగరేణి ప్రాంతం ఎంతో చరిత్ర కలిగినది

### మహిళా సాధికారతకు పెద్దపీట

### మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు దామోదర రాజనర్సింహ

### జిల్లాలో సుడిగాలి పర్యటన

### పలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 14 మేజర్ న్యూస్: ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని విద్య, వైద్య ఆరోగ్య రంగాలతో పాటు మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పరిశ్రమలు ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు లు అన్నారు. శనివారం రేగొండ మండలం భాగిర్తిపేటలో బుద్ధారం నుండి కొడవటంచ వరకు రూ.50 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు, 130 కోట్లతో నిర్మించనున్న నూతన ప్రభుత్వ వైద్య కళాశాల భవన సముదాయ నిర్మాణ పనులకు, 10 కోట్లతో నిర్మించిన ఆయుష్ భవనం ప్రారంభోత్సవం, జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి 2 ఇంక్ లైన్ వరకు 4 కోట్లతో నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరన్ ఖరే, కౌన్సిలర్లు తో కలిసి మంత్రి దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ నేడు జిల్లాలో పలు అభివృద్ధి వృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసుకోవడం చాలా సంతోషం గా ఉందని అన్నారు. ప్రధానంగా ఆయుష్ బిల్డింగ్ ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది కొరత ఉందని 130 కోట్ల రూపాయలతో మెడికల్ కళాశాల, హాస్టల్ భవనానికి శంకుస్థాపన నర్సింగ్ కళాశాల ఈ ప్రాంతానికి మంజూరు చేసామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 8 మెడికల్ కాలేజీలు, 16 నర్సింగ్, 28 పారామెడికల్ కళాశాల ప్రారంభించినట్లు తెలిపారు. వైద్యరంగంలో ప్రభుత్వమే బాధ్యత తీసుకుని వైద్య విద్యను ప్రోత్సహించడానికి ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మాట నిలబెట్టుకునే విధంగా తమ ప్రభుత్వం సంపూర్ణంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వం మూడు అంశాలు నమ్ముతుందని ఒకటి విద్య రెండవ ది వైద్యం మూడోది మహిళా సాధికారితకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. మహిళా సాధికార రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బ్రహ్మాండంగా మొదలు పెడితే మధ్యలో ఆపేసారని తెలిపారు. తమ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన మాట ప్రకారం





రాజీవ్ ఆరోగ్య శ్రీ సాయాన్ని 5 లక్షల సరిపోవని 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ప్రతి పేదవానికి ఐదు లక్షల రూపాయలతో పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని తెలిపారు.ఈ ప్రాంతంలో సింగరేణి కార్మికులు, గనుల నిలయమని, లక్ష్మీనరసింహస్వామి, కాళేశ్వరం దేవాలయానికి ఎంతో ప్రాముఖ్యం ఉందని సింగరేణి కార్మికులకు చాలా గొప్ప చరిత్ర ఉందని త్యాగదనులు, పోరాటయోధులు ఉన్నారని అన్నారు. విద్య, వైద్యాన్ని రెండు కళ్ళుగా భావించి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.జిల్లాకు 203 వైద్య, సిబ్బంది పోస్టులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మృత దేహాలు భద్రపరిచేందుకు ఏసీ గదిని మంజూరు చేయాలని సూచించారని మంజూరు చేస్తామన్నారు. చిట్యాల ఏరియా ఆసుపత్రికి మండలంలోని పరిసర గ్రామాల ప్రజలు వస్తున్నారని ఆసుపత్రిలో 15 మంది సిబ్బందికి ముగ్గురు సిబ్బంది ఉన్నారని మిగిలిన ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు. శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ నూతన కళాశాలకు అవసరమైనసౌక ర్యాలు ఫర్నిచర్ మంజూరు చేయాలని కోరారు. ఆయుష్ భవనంతో పాటు వైద్యం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని 200 పోస్టులు మంజూరు చేసిందని తెలిపారు. సింగరేణి సంస్థ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని సిఎండి ద్వారా చర్యలు తీసుకోవాలని సూచించారు. బొగ్గు, ఇసుక బూడిద లారీలు నిరంతరం వాహనాల వల్ల ప్రమాదంలో. ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని భూపాలపల్లికి రింగ్ రోడ్డు మంజూరు చేయాలని. సూచించారు. రామప్ప నుండి డిబిఎం 38 కు లింకు కలిపితే గోరు కొత్తపల్లి, రేగొండ, చిట్యాల, గణపురం నాలుగు మండలాలలో 44,700 ఎకరాలకు సాగునీరు అందుతుందని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు.







## శిక్షణ తరగతుల్లో జిల్లా కార్మిక నాయకులు



వరంగల్ ప్రతినిధి డిసెంబర్14 మేజర్ న్యూస్(సూర్య): భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం అద్వర్యంలో చేపట్టిన రెండు రోజుల శిక్షణ తరగతుల కార్యక్రమంలో వరంగల్ జిల్లా కార్మిక నాయకులు పాల్గొన్నారు. శనివారం స్టేషన్ ఘనపూర్ లో కామల్ల ఐలన్న సమక్షంలో జరిగిన మొదటి రోజు శిక్షణ తరగతులకు బిఎన్అర్ కేవిస్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వరంగల్ జిల్లా ఇంచార్జీ వేములకోండ సంపత్,వరంగల్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్,మహ్మద్ గౌస్,చిలువేరు శివ కుమార్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ -2 కు పకడ్బందీ ఏర్పాట్లు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -2 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. సిసి కెమెరాల నిఘా నీడలో పరీక్షలు జరగనున్నాయి. ఈనెల 15(నేడు), 16 తేదిల్లో నిర్వహించే గ్రూప్ -2 పరీక్షల నిర్వహాణ కోసం పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ , ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. అభ్యర్థులను ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతినిస్తారు. 9.30 గంటల తరువాత గేట్లు మూసి వేస్తారు. ఆలస్యంగా వస్తే అభ్యర్థులను అనుమతించరు. రెండ్రోజుపాటు మొదటి రోజు 15న (నేడు) ఉదయం 10 నుండి 12 .30 వరకు , మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 .30 గంటల వరకు నిర్వహించనున్నారు. 16న ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు , మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నాలుగు దఫాలుగా పరీక్ష లు నిర్వహించనున్నారు. అభ్యర్థులను ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు అనుమతి ఇస్తారు. 9.30 గంటల తరువాత గేట్లు మూసి వేస్తారు. ఆలస్యంగా వస్తే అభ్యర్థులను అనుమతించరని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు తమ వెంట బ్లూ లేదా బ్లాక్ పా యింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్ , ప్రభుత్వం జారీ చేసిన ఒరిజనల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకొని రావాలన్నారు. హాల్ టికెట్ పై ఫాస్ పోర్ట్ సైజ్ ఫోటో ముద్రించి తీసుక వెళ్లాలి. ఒకే హాల్ టికెట్ పరీక్ష మొత్తం వినియోగించాలి. హాల్ టికెట్ లో ఫోటో సరిగా లేకపోతే అభ్యర్థి మూడు ఫాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యా సంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుక వచ్చి పరీక్షా హాల్ లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలి.

### వీటికి అనుమతి లేదు...

పరీక్ష కేంద్రంలోకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలి. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ ఫోన్ , పెన్ డ్రైవ్ , బ్లూ టూత్ డివైసెస్ , జ్యూవలరి , ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకొని రావడానికి వీల్లేదు. చెప్పులు మాత్రమే వేసుకొని రావాలి. షూస్ వేసుకోవద్దు. సెల్ ఫోన్ బ్లూ టూత్ ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అభ్యర్థులు తీసుక వచ్చినట్లేయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారు. బయో మెట్రిక్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ల రాదు. బయో మెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలిడ్ కాదు. బయో మెట్రిక్ విధానం ఉన నేపథ్యంలో అభ్యర్థులు మోహందీ టాటూ వంటివి పెట్టుకోవద్దు.

### గ్రూప్ 2 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

వరంగల్ పోలీస్ కమిషనరేట్ జిల్లా పరిధిలో గ్రూప్ 2 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. నేటి నుండి 16 వరకు జరిగే టిజిపిఎస్సి గ్రూప్ 2 పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ 2023 అమలులో ఉంటుందని , ఎవరైనా ఉత్తర్వులు అ తిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# వైద్య రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**పేద ప్రజలకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందేలా చూడాలి**

**వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు**

**మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు దామోదర రాజనర్సింహ**

**జిల్లా ప్రధాన ఆస్పత్రిలో నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించిన మంత్రులు**

**వైద్యులతో సమీక్షా సమావేశం**









భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 14 మేజర్ న్యూస్: వైద్యరంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు లు అన్నారు. శనివారం ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆసుపత్రిలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి దిద్దిళ్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలతో కలిసి అసంక్రమిత వ్యాధుల కేంద్రం, ఈసీజీ కేంద్రం,13 కోట్లతో నిర్మించనున్న నాలుగు అంతస్థుల భవన నిర్మాణ భవనానికి శంకుస్థాపన, అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వైద్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించమని హెచ్చరించారు. ఈ ప్రాంతం పరిశ్రమల ప్రాంతమని అంతేకాకుండా మంథని, పెద్దపల్లితో పాటు సమీప రాష్ట్రాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వైద్య సేవలకు వస్తుంటారని మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. మారుమూల ప్రాంతాలున్న ఈ జిల్లాలో వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు వైద్య సిబ్బంది అన్ని వేళల్లో అందుబాటులో అప్రమత్తంగా ఉంటూ నిరంతర వైద్య సేవలు అందించాలని సూచించారు. జిల్లాకు 2 ప్రాథమిక, 2 కమ్యూనిటి ఆసుపత్రులు మంజూరు చేస్తామని తెలిపారు.ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని కట్టుకథలు చెప్పే పరిస్థితి లేదని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు ఉన్న ఏరియా లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అసంక్రామిత వ్యాధుల సేవలపై క్రమం తప్పక రిపోర్టులు అందజేయాలని మంత్రులు ఆదేశించారు. ప్రతి జిల్లా, మండల కేంద్రంలో ఎన్సీపీ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 400 సబ్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 130 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెరుగైన సేవలు అందించేందుకు 8 వేల మంది వైద్య సిబ్బంది పోస్టులను భర్తీ చేశామని, ఇటీవల 441 సర్జన్లను, ఫుడ్ ఇన్స్పెక్టర్.పోస్టు లు భర్తీ చేసినట్లు స్పష్టం చేశారు. లోపాలు సరిచేసుకుని ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో వైద్య సేవలపై ఫిర్యాదులు ఉన్నాయని సరిచేసుకోవాల్సిన బాధ్యత మీ పై ఉందని పేర్కొన్నారు. సేవలకు వచ్చే వారు పేషెంట్స్ కాదని మన కస్టమర్స్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 22 సెంట్రల్ మెడికల్ స్టోర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎమ్మారై సేవలు అందుబాటులో తేవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సింగరేణి సేవలు వినియోగించుకోవాలని సూచించారు. అన్ని సౌకర్యాలు కల్పిస్తామని డెడికేటెడ్ గా ఫ్యాషన్ గా వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఎలాంటి అవసరం ఉన్న ప్రభుత్వం తీరుస్తుందని పేర్కొన్నారు. శాసన సభ్యులు కోరిన విధంగా ప్రాథమిక,కమ్యూనిటికేంద్రాలు,అంబులెన్స్ సేవలను మంజూరు చేస్తామని తెలిపారు. చిట్యాల ఆస్పత్రిలో ఖాళీ పోస్టులు భర్తీ చేస్తామని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా వైద్యాధికారి, డాక్టర్ మధుసూదన్ జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

---

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకే

# కామన్ డైట్ కార్యక్రమం అమలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్**







వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకే కామన్ డైట్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం వరంగల్ నగరంలోని ఉర్సు ప్రాంతంలో గల మహాత్మా జ్యోతి బా పూలే బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన కామన్ డైట్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.పాఠశాలలో ఉపాధ్యాయులతో కలియ తిరిగి అన్ని తరగతులను పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. నూతన కామన్ డైట్ మెనూ, హ్యాండ్ బుక్ ను కలెక్టర్ ఆవిష్కరించిన అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు.విద్యార్థులు ఇష్టపడి చదివి భారత పౌరులుగా ఎదగాలని తల్లితండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుక రావాలన్నారు. డైట్ చార్జీలను 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు 950 నుంచి 1330 రూపాయలకు, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 1100 నుంచి 1540 రూపాయలకు, ఇంటర్ నుంచి పీజీ విద్యార్థులకు 1500 నుంచి 2100 రూపాయలకు ప్రజా ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా కాస్మెటిక్ చార్జీలను బాలికలకు 7వ తరగతి వరకు 55 నుంచి 175 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలికలకు 75 నుంచి 275 రూపాయలకు, బాలురు 7వ తరగతి వరకు 62 నుంచి 150 రూపాయల వరకు, 11 సంవత్సరాల వయస్సు పై గల బాలురకు 62 నుంచి 200 రూపాయలకు పెంచినట్లు కలెక్టర్ తెలిపారు. గురుకులాలకు గ్రీన్ ఛానల్ ద్వారా వెంటనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టడం జరిగిందని, నాణ్యత కూడిన వస్తువులు సరకులు మాత్రమే పంపిణీ జరగాలని, నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. పాఠశాలతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఖచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తూ రిజిస్టర్ నమోదు చేస్తూ పాటించాలని సూచించారు. రోజువారి భోజనం బాగుందా లేదా అని విద్యార్థుల కమిటీ ద్వారా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అంతకు ముందు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, తాసిల్దార్ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## స్పీడ్ బ్రేకర్ కి 'బ్రేక్' ఏది ?



కమలాపూర్ డిసెంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రం లోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రహదారి పై ఉన్న స్పీడ్ బ్రేకర్ వరుస ప్రమాదాలకు కారణమవుతుంది. నిత్యం పదుల సంఖ్యలో వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. పరకాల – హుజురాబాద్ ప్రధాన రహదారి పై కమలాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద అధికారులు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేశారు. స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయడానికి గల కారణం ఏమిటంటే సబ్ స్టేషన్ ఏరియా ప్రాంతంలో కమలాపూర్ కి వెళ్లే వాహనాలు, గూడూరు వైపుకి వెళ్లే వాహనాలు, హుజురాబాద్ వైపుకి వెళ్లే వాహనాలు, పరకాల వైపు వెళ్లే వాహనాలు అన్ని ఒకేచోట మలుపు తీసుకుంటాయి. ఈ విధంగా మూలమలుపు ఉంది అనే కారణంతో, జనం రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతం కాబట్టి పరకాల వైపు నుండి అధిక వేగంతో వచ్చే వాహనాల వేగం తగ్గించి ప్రమాదాలు ఎక్కువగా జరగకుండా ముందస్తు జాగ్రత్తగా సంబంధిత అధికారులు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేశారు.శనివారం రోజున సుమారుగా మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో పరకాల వైపు నుండి కమలాపూర్ వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఉన్న స్పీడ్ బ్రేకర్ ను సరిగ్గా గమనించకపోవడంతో అదుపుతప్పి ఎగిరి కిందపడ్డారు. దీంతో అతని ముఖం పై, మోచేతికి గాయాలయ్యాయి. ద్విచక్ర వాహనం పై వెనకాల కూర్చున్న అతని భార్యకు మోచేతికి తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న స్థానికులు స్పందించి వారిని ప్రథమ చికిత్స నిమిత్తం కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి ఓ ఆటోలో పంపించారు. పరకాల మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన పుట్ట ఓంకార్ (40) శైలజ (38) దంపతుల కుమారుడు కమలాపూర్ మహాత్మ జ్యోతిబాపూలే హాస్టల్లో చదువుకుంటున్నాడు. ఆ కార్యక్రమంలో పాల్గొనేందుకు కమలాపూర్ కు వెళ్తున్న క్రమంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద స్పీడ్ బ్రేకర్ ను గమనించక పుట్ట ఓంకార్ శైలజ దంపతులు అదుపుతప్పి కింద పడ్డారు. గమనించిన స్థానికులు కింద పడ్డ వారిని పైకి లేపి ప్రథమ చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ఆటోలో పంపించారు. ప్రతిరోజు ఎవరో ఒకరు ఇలాంటి ప్రమాదానికి గురవుతూ ఉంటారని ఇది కొత్తేమి కాదని ఎప్పటినుంచో ఇలాంటి ప్రమాదాలు చాలా జరుగుతున్న పట్టించుకునే అధికారులు ఎవరూ లేరని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే పరకాల – హుజురాబాద్ ప్రధాన రహదారి పై విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఉన్న స్పీడ్ బ్రేకర్ తొలగించి, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

# గురుకుల పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్యే నాగరాజు కలెక్టర్ సత్య శారదా దేవి

హసన్పర్తి, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య బోధన, నాణ్యతపరమైన భోజన సదుపాయాలను ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గారి నేత్రుూత్వంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగాహసన్పర్తి మండల పరిధిలోని తెలంగాణ రెసిడీషనల్ బాలికల పాఠశాలను సందర్శించి హాస్టల్ డార్మెట్రీస్ నీ పరిశీలించారు. అనంతరం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెంచిన 40% ఛార్జిలను అమలును వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీమతి సత్య శారదా దేవి లు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ పాఠశాలను, భోజనశాల, తరగతి గదులను, హాస్టల్ ను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకు గత 16 సంవత్సరాల నుండి ఉన్నటువంటి కాస్మెటిక్ చార్జీలను 200% పైగా పెంచడం జరిగిందన్నారు.అన్ని వసతి గృహాలు, గురుకుల విద్య సంస్థలలో ని విద్యార్థిని, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత అవసరాలను పేద సామాజిక, ఆర్థిక నేపథ్యాల విద్యార్థుల పోషకాహార అవసరాలను తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చాలా ప్రత్యేక దృష్టిని సారించిందాన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏకరీతి ఆహార ప్రణాళికను ఏర్పాటు చేయడం డైట్ తయారీ, సర్వింగ్ మెథడాలజీ యొక్క ప్రమాణీకరణ చేపట్టి తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మారుమూల వసతి గృహాలు, గురుకుల విద్య సంస్థలలో ని విద్యార్థిని, విద్యార్థులకు పోషకమైన రుచికరమైన ఆహారాన్ని అందించడం లక్ష్యంగా



పెట్టుకుందన్నారు. ఈ విధమైన నిబద్ధత భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా ఈ ఈ విధమైన కార్యాచరణ చేపట్టడం జరగలేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్టోర్జ్ లేఅవుట్ కిచెన్ ఫ్లోర్ మేనేజ్ మెంట్, ప్రొవిజన్ ప్రొక్యూర్మెం ట్ , డిస్ట్రిబ్యూషన్తో పాటు డైనింగ్ ఏరియా మేనేజ్మెంట, ఫుడ్ సర్వింగ్ ప్రాక్టీస్ ల ప్రమాణీకరణ వంటివి ఆహార సరఫరా నాణ్యతను నిర్ధారించడం జరుగుతుందన్నారు. ఆహారంలో ఎలాంటి కలుషితం కాకుండా మరియు ఫుడ్ పాయిజనింగ్ వంటివి జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తదుపరి నెలల్లో ప్రణాళికాబద్ధమైన నిరంతర శిక్షణ, పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు.అలాగే పాఠశాల నా సొంత నిధులతో ఫ్యాన్స్, విద్యార్థులకు స్పోరట్స్ మెటీరియల్ అందజేస్తానన్నారు. అనంతరం మైనారిటీ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, తల్లితండ్రులు, పాల్గొన్నారు.

## సన్నిహిత మహిళ ప్రేరేపించడం వల్లే ఎస్ఐ ఆత్మహత్య

### వాజేడు ఎస్ఐ ఆత్మహత్యకు కారణమైన మహిళ అరెస్టు

### వెంకటాపురం సీఐ బండారి కుమార్ వెల్లడి

వెంకటాపురం, డిసెంబర్ 14 (మేజర్ న్యూస్ సూర్య) : రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన వాజేడు ఎస్ఐ రుద్రారపు హరీష్ ఆత్మహత్య వెనుక ఉన్న కారణాలను జిల్లా పోలీసులు లోతుగా విచారణ జరిపి శనివారం కేసును చేదించారు. ఎస్ఐ ఆత్మహత్య వెనుక సదరు మహిళ సన్నిహితంగా ఉంటూ బ్లాక్మెయిల్ చేయడం వల్లనే వాజేడు ఎస్ఐ తన సర్వీస్ రివాల్వర్ తో ఆత్మహత్య చేసుకున్నాడని వెంకటాపురం సిఐ బండారి కుమార్ తెలిపారు. ఈ మేరకు ఈ సంఘటనకు బాధ్యులైన మహిళను అరెస్టు చేసినట్టు తెలిపారు. డిసెంబర్ 2న వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ తన సర్వీస్ రివాల్వర్ తో రిసార్ట్ లో ఆత్మహత్య చేసుకున్నారు. అయితే ఇందుకు బానోత్ అనసూర్య అలియాస్ అనూషను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు సిఐ వివరించారు. సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం దుదియా తండా గ్రామానికి చెందిన





అనూష ప్రైవేటు కాలేజీలో అడ్మిన్ స్టాప్ గా పని చేస్తున్నారని, రాంగ్ నెంబర్ కాలింగ్ ద్వారా ఎస్ఐతో పరిచయం కాగా తన పరిచయాన్ని సన్నిహితంగా మార్చుకొని ఎస్ఐని పెళ్లి చేసుకుంటే జీవితం బాగుంటుందనే ఆశతో సదరు హరీష్ ఎస్ఐని బ్లాక్ మెయిల్ చేస్తూ బెదిరించి ఒత్తిడి చేసి ఆత్మహత్య చేసుకునేలాగా ప్రేరేపించడం వల్లే హరీష్ ఆత్మహత్య చేసుకున్నట్టు తమ దర్యాప్తులో తేలిందన్నారు. తనని పెళ్లి చేసుకోమని లేదా లేకపోతే చచ్చిపొమ్మని బెదిరిస్తూ ఆత్మహత్యకు ప్రేరేపించింది అన్నారు. ఈ సంఘటనలో ఈ మహిళ ప్రమేయం ఉన్నందువల్లే సంబంధిత పూర్తి ఆధారాలతో అరెస్టు చేశామని సిఐ వివరించారు.

# వృత్తి విద్య కోర్సులతో త్వరితగతిన ఉపాధి

## ఒకేషనల్ విద్యార్థుల ఉద్యోగ శిక్షణను పరిశీలించిన డి ఐ ఈ ఓ శ్రీధర్ సుమన్

నెక్కొండ,డిసెంబర్14: వృత్తివిద్య కోర్సులతో తక్కువ సమయంలో త్వరితగతిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి శ్రీధర్ సుమన్ అన్నారు.వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని శ్రీ వికాస్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉద్యోగ శిక్షణలో భాగంగా వివిధ ఆసుపత్రులలో శిక్షణ పొందుతుండగా శనివారం ఆయన ఆసుపత్రులను సందర్శించి తనిఖీ చేశారు. ఆయా గ్రూపులోని శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ముచ్చటించారు. మండలకేంద్రంలోని పార్థు నర్సింగ్ హోమ్, లావణ్య





ప్రాథమిక చికిత్సాలయము, రోహిణి నర్సింగ్ హోమ్, అమ్మ ప్రథమ చికిత్సాలయంలను సందర్శించారు.ఈ సందర్భంగా డీవైఈవో సుమన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య సేవలు విస్తృతమవుతున్నాయన్నారు. ఆరోగ్య రంగం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. వ్యాధుల వ్యాప్తి, నివారణ, రోగ నిర్ధారణ పరీక్షలు, ఆరోగ్యంపై సంరక్షణ ప్రాధాన్యత పెరుగుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వైద్య రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నాయని, గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి ఆసుపత్రుల వరకు సిబ్బంది కొరత ఉండడంతో నియామకాలు విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. ఈ వృత్తి విద్య



కోర్సులతో తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతోనే వైద్య శాఖలో ఉపాధి పొంది స్థిర పడుతున్నారని అన్నారు. శిక్షణ సమయంలో రాణిస్తూ విద్యార్థులు తమ వృత్తి నైపుణ్యం పెంచుకోవడానికి కృషి చేయాలని అన్నారు. ఆసుపత్రిలో వైద్య సేవలు, రోగుల కోసం తీసుకున్న జాగ్రత్తలను ప్రతిరోజు నోట్స్ లో రాయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు రక్తం సేకరించే విధానం, రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, టీకాలు ఇచ్చే విధానం, రోగికి గ్లూకోస్ పెట్టే విధానం, అత్యవసర సమయంలో రోగికి చేయవలసిన ప్రథమ చికిత్స గురించి విద్యార్థులు డిఐఈఓ కు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తాటిపర్తి అంజన్ రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రెంటాల ఆనందరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మధుకర్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ నాగరాజు, పార్థు నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ పార్థు, రోహిణి ఆసుపత్రి వైద్యులు రమణారెడ్డి, రోహిణి ప్రథమ చికిత్సలయం వైద్యులు డాక్టర్ రమేష్, అమ్మ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అశోక్, కళాశాల అధ్యాపకులు బానోతు రాము, అశోక్, నజీమ, హరి భూషణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం



## కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

## సంగెం మండల కేంద్రంలోని గురుకుల ఎస్టీ బాయ్స్ హాస్టల్ పిల్లలతో కలిసి భోజనం చేసిన ఛైర్మన్

సంగెం, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కుడా ఛైర్మన్





ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు డైట్ అండ్ కాస్మోటిక్స్ పైన చార్జిలు పెంచిన సందర్భంగా శనివారం సంగెం మండల కేంద్రంలోని ఎస్టీ గురుకుల బాలుర హాస్టల్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని నూతన కామన్ డైట్ ను లాంఛనం ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణంలోని వంట గది, బాత్ రూములు, పిల్లల కోసం చేస్తున్న వంటలను పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించనున్న అన్నం, కూరలను పరిశీలించి నాణ్యత లోపం లేకుండా చూసుకోవాలని, ఆహార పదార్థాల్లో నాణ్యత లోటు ఉంటే చర్యలు తప్పవన్నారు. పిల్లలు , వారి తల్లి తండ్రులతో కలిసి భోజనం చేశారు. అనంతరం కుడా చైర్మన్ విద్యార్థులతో బోధన ఎలా ఉందని, ఎలాంటి ఆహారం అందిస్తున్నారని అడిగి తెలుసు కున్నారు. పేరెంట్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారా అని ఆరా తీశారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే ప్రిన్సిపాల్, కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని, ప్రభుత్వం డైట్ అండ్ కాస్మోటిక్ చార్జీలను పెంచిందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు, విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మనో ధైర్యం కల్పించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని అన్నారు. భవిష్యత్తులో గ్రీన్ ఛానల్ ద్వారా మెస్ చార్జీలు చెల్లిస్తామన్నారు. విద్యార్థులకు ఏకారుప దుస్తులు, పుస్తకాలు అన్ని రకమైన కిట్లు అందిస్తున్నామని, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల్లో మెరుగైన సౌకర్యాలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రానున్న పబ్లిక్ పరీక్షల్లో విధ్యార్థుల నుండి మంచి రిజలట్స్ సాధించేలా పప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, వసతి సదుపాయాలు కల్పించాలని, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో రాజ్ కుమార్ ఎంపిడివో, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హసన్ పర్తి,డిసెంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: ప్రతి నిరుపేద కుటుంబా నికి ఇందిరమ్మ ఇల్లును అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్ హసన్పర్తి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇల్లు పథకం ప్రకటించిన నేపథ్యంలో ఇందిరమ్మ నమూనా ఇల్లు నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారద లు ముఖ్య అతిథులుగా హాజరై ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. అనంతరం హసన్పర్తి మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు సుమారు 15 లక్షల 1740 రూపాయల విలువ గల చెక్కులను హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నిరుపేదలకు పక్కా ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టిస్తామని మాట ఇచ్చామని, ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. దశల వారీగా ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం ఇస్తుందన్నారు. మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తుందని అన్నారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి వారిని కోటీశ్వరులుగా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప ఆశయంతో ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. ఎవరూ అధైర్య పడొద్దని, ప్రతిపక్షాల మాటలు నమ్మి అపోహ





లకు పోవద్దన్నారు. ఇందిరమ్మ ఇంటి కోసం ఎవరికి ఒక రూపాయి కూడ ఇవ్వొద్దని, ఎవరైనా డబ్బుల అడిగినట్లయితే డయల్ యువర్ ఎమ్మెల్యే నెంబర్ 8096107107 కి ఫిర్యాదు చేయవచ్చున్నారు. దశలవారీగా నిరుపేద లందరికీ ఇల్లు ఇచ్చే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లను కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో వర్ధన్న పేట నియోజకవర్గానికి 24,467 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలో దళితుల శాతం ఎక్కువ కాబట్టి అదనంగా 1500 ఇందిర మ్మ ఇళ్లను కేటాయించాలని ముఖ్యమంత్రి కి విన్నవించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో విలీన గ్రామాలు కూడా ఉండడంతో అదనంగా ఇళ్లను కేటాయించాలని కోరినట్లు చెప్పారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్ర మంలో వర్ధన్నపేట నియోజకవర్గానికి సంబంధించి 24, 467 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి యాప్ ను ప్రారంభించారని, వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సర్వే చేసి సంబంధిత యాప్ లో సర్వేయర్లు నమోదు చేస్తున్నారన్నారు. సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు తలెత్తిన ట్లయితే ఇందిరమ్మ ఇళ్ల కమిటీ అవగాహన కల్పించాలన్నారు. సర్వేకు సంబంధించి గ్రామాల్లో వార్డుల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు ఎలా ఉంటుంది అనేది చూపించేందుకే మోడల్ హౌస్ ను నిర్మిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

---





# అన్నను హతమార్చిన తమ్ముడు

కాటారం, డిసెంబర్ 14, మేజర్ సూర్య న్యూస్: భూ తగాదా విషయంలో రక్తం పంచుకుని పుట్టిన అన్నను తమ్ముడు, అతని కుటుంబ సభ్యులు కలిసి హత్య చేశారు. ఈ ఘటన మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో చోటుచేసు కుంది. కాటారం ఎస్సై అభినవ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మారపాక సారయ్య, సమ్మయ్య, తమ్ముడి భార్య మారపాక లక్ష్మి కి సంబంధించి పెద్దలు సంపాదించిన ఆస్తిని విషయంలో గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. భూ పంచాయతీ విషయంలో గత 8 నెలల క్రితం గ్రామానికి చెందిన పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించారు. వారి వాటాల ప్రకారం పంచుకున్నారు. మిగిలిన 5 గుంటల భూమిని సారయ్యకు ఇవ్వాల్సిందిగా పెద్ద మనుషులు నిర్ధారించారు. భూమి గురించి ఈనెల 13వ తేదీన తమ్ముడైన సమ్మయని, తమ్ముడు భార్య లక్ష్మి నీ తనకు ఇవ్వవలసిన ఐదుగుంటల భూమి ఇవ్వాలని కోరినాడు. గతంలో పెద్దమనుషులు తీర్మానానికి ఒప్పుకో పోగా భూమిని ఇవ్వనంటే ఇవ్వమని తెగేసి చెప్పారు. పెద్దమనుషులను పిలిచి రేపు పంచాయతీ జరిపిస్తానని చెప్పి సారయ్య అక్కడి నుండి తన నివాసముంటున్న భూపాలపల్లికి వెళ్ళాడు. శనివారం రోజున మళ్లీ సారయ్య తన కుమారుడు శ్రీరామ్ తో పాటు దేవరంపల్లి గ్రామంలో తన కుల పెద్దమనుషుల తో పంచాయతీ నిర్వహించగా వాళ్లు గతంలో ఇచ్చిన తీర్మానం ఒప్పుకోలేదు అయితే ఇట్టి విషయాన్ని వల్ల భార్య అంకమ్మకు, చిన్న కుమారుడు అంజికి తెలియజేసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేద్దామని చెప్పి వారిని రమ్మని చెప్పారు. దేవరాపల్లి బస్టాండుకు వెళ్లి వస్తున్న క్రమంలో గంధం సమ్మయ్య ఖాళీ స్థలం వద్ద మారుపాక సమ్మయ్య, అంజి, కిరణ్, లక్ష్మి, స్వప్న మారుపాక సారయ్య అతని కుమారుడు శ్రీరామ్ పై దారి కాచి కళ్ళల్లో కారంపొడి చల్లి గొడ్డలితో దాడి చేశారు. శ్రీరామ్ దాడి నుంచి తప్పించుకున్నారు. సమయానికి సారయ్య భార్య అంకమ్మ, చిన్న కొడుకు అంజి గ్రామస్తుల సహాయంతో రక్తపు మడుగులో ఉన్న సారయ్యను మహాదేవపూర్ లోని సామాజిక ఆసుపత్రికి తరలించారు. అప్పటికే సారయ్య మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.. విషయం తెలుసుకున్న కాటారం సిఐ నాగార్జున రావు, కాటారం ఎస్సై అభినవ్, కొయ్యూరు ఎస్సై నరేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడి కుమారుడు శ్రీరామ్ ఫిర్యాదు మేరకు హత్య ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు.



## జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ లో 51 64, హనుమకొండలో 64 21 కేసుల పరిష్కారం

### 2017లో విడిపోయి లోక్ అదాలత్ లో ఒకటైన జంట

వరంగల్ లీగల్: డిసెంబర్ 14 :మేజర్ న్యూస్ (సూర్య) జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ జిల్లాలో 51 64 కేసులు హనుమకొండ జిల్లాలో 6421 కేసులు పరిష్కరించినట్లు వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బివి నిర్మల గీతాంబ, హనుమకొండ జిల్లా ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి బి. అపర్ణాదేవి శనివారం తెలిపారు. 2017లో వరంగల్ కు చెందిన ఓ జంట కుటుంబ కలహాలతో విడిపోయి వేరుగా ఉంటున్న క్రమంలో జిల్లా న్యాయ సేవా సంస్థ మీడియేషన్ సెంటర్ ద్వారా దాదాపు నాలుగు దఫాలుగా సదరు జంటకు కౌన్సిలింగ్ నిర్వహించగా శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ లో తమ వైవాహిక జీవితాన్ని కొనసాగిస్తామని తిరిగి ఒకటి కావడం విశేషం. ఈ సందర్భంగా ఉదయం జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ సమావేశంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవా సంస్థ చైర్మన్ బి.వి నిర్మల గీతాంబా, హనుమకొండ జిల్లా ఇన్చార్జి ప్రధాన న్యాయమూర్తి బి అపర్ణ దేవి మాట్లాడుతూ రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు హాజరయి కేసును పరిష్కరించుకోవాలని, కోర్టు చుట్టూ పలుమార్లు తిరగవలసిన పని లేకుండా సుహృద్భావ వాతావరణంలో అప్పీలు లేని, న్యాయబద్ధమైన అంతిమ తీర్పు పొందాలంటే లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని సూచించారు.స్నేహపూరిత వాతావరణం లో ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన తీర్పు ద్వారా పరిష్కారం చేస్తారన్నారు. అనంతరంవరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ రాజీ పడదగు కేసులలోని కక్షిదారులు కోర్టు చుట్టూ తిరగకుండా జాతీయ లోక్ అదాలత్ లో తమ కేసులను ఉపసంహరించుకోవాలని తెలిపారు.అనంతరం వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవడం వల్ల కక్షిదారులకే శుభదాయకమని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్, హనుమకొండ జిల్లాలో పరిష్కరించిన కేసుల వివరాలు ఇలా ఉన్నాయి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 8 బెంచీలను ఏర్పాటు చేసి, మొత్తం 5164 పెండింగ్ కేసులను ఇందులో సివిల్ కేసులు 34, మోటారు వాహన ప్రమాద బీమా కేసులు 29 పరిష్కారం కాగా ఆయా బాధిత కక్షిదారులకు నష్టపరిహారంగా ఒక కోటి 8 లక్షల 95 వేల రూపాయలన బీమా సంస్థలు చెల్లించాయి. అలాగే క్రిమినల్ కేసులు 5130 పరిష్కారం కాగా, బ్యాంకు 43 కేసులు ఎలక్ట్రిసిటీ 542 బిఎస్ఎన్ఎల్ 10 ఫ్రీ లిటిగేషన్ కేసులు పరిష్కారం చేశారు. అలాగే హనుమకొండ జిల్లాలో 8 పరిష్కార బెంచీల ఏర్పాటు ద్వారా 6421 పరిష్కారం కాగా ఇందులో మోటారు ప్రమాద బీమా కేసులు 41 పరిష్కరించి ఆయా బాధిత కక్షిదారులకు రెండు కోట్ల 65 లక్షల 40 వేల రూపాయల నష్టపరిహారాన్ని బీమా సంస్థలు చెల్లించాయి. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏ.పి.జి.వి.బి. బ్యాంక్ ఆధ్వర్యంలో 700 మంది కక్షిదారులకు పులిహోర ప్యాకెట్లను అందజేశారు.జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్, హన్మకొండ జిల్లాల న్యాయమూర్తులు జి.ప్రేమలత, మనీషా శ్రావణ్ ఉన్నమ్, వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయ సేవ సంస్థల కార్యదర్శులు న్యాయమూర్తులు యం. సాయికుమార్, క్షమా దేశ్ పాండే ఇతర న్యాయమూర్తులు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, .ఈస్ట్ జోన్ డి.సి.పి. పి.రవీందర్ రావు, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తీగల జీవన్ గౌడ్, వరంగల్, హనుమకొండ జిల్లా ఛీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, శ్రీకాంత్, న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 16న ప్రజావాణి కార్యక్రమం రద్దు

హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 16న సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు హనుమకొండ జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టరేట్లో గ్రూప్-2 పరీక్షలు జరుగుతున్నందున ప్రజావాణిని ఈసారి రద్దు చేసినట్లు శనివారం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. అయితే, వచ్చే సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించబడుతుందని వివరించారు.ఈ నేపథ్యంలో, ప్రజలు తమ సమస్యలను త్వరలో జరిగే కార్యక్రమంలో అధికారులకు తెలియజేయవచ్చని సూచించారు.

# విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేసిన మంత్రులు

### కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినిల తల్లిదండ్రులు
### మెనూ, కాస్మోటిక్ పెంపు పట్ల హర్షం

మొదటి పేజీ తరువాయి..

మండలంలోని గాంధీనగర్ మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నూతన డైట్ కార్యక్రమం ప్రారంభం సందర్భంగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె లు గురుకులం ప్రాంగణంలో విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదట విద్యార్థనిల కోసం వండిన పదార్థాలను పరిశీలించారు. శనివారం అమలు చేసిన మెనూ ప్రకారం విద్యార్థుల పక్కన కూర్చొని భోజనం చేసి విద్యార్థుల అభిప్రాయాన్ని మంత్రులు అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో కాస్మోటిక్, మెనూలో గణనీయమైన మార్పులు జరుగుతాయని ఈ సందర్భంగా విద్యార్థినిలకు భరోసా ఇచ్చారు. అనంతరం విద్యార్థినిలు వారి తల్లిదండ్రులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే ప్రిన్సిపాల్ స్వప్న రెడ్డి గురుకులం ఉపాధ్యాయిని లబృందం పాల్గొన్నారు.



# పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తాం

మొదటి పేజీ తరువాయి..

ఎమ్మెల్యే డా. జాటోతు రామచంద్రనాయక్ తో కలిసి పాల్గొని తొలత మరిపెడ పిహెచ్ లో సిరోల్, దంతాలపల్లి, నరసింహులపేట, మండలాలకు చెందిన మూడు నూతన 108 వాహనాలను ప్రారంభించారు.అనంతరం ఆసుపత్రిని సందర్శించి రిజిస్టర్ తనిఖీ చేశారు. అనంతరం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహం నర్సింహులపేట సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్,మహాత్మ జ్యోతిబాపూలే బాలికల వసతి గృహాలలో మెనూ ప్రారంభించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.అనంతరం కాలేజీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని సంక్షేమ హాస్టల్ కు ఒకే విధమైన డైట్ ప్లాన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని,రాష్ట్రంలో గత పదేళ్లు మొదటిసారిగా సంక్షేమ హాస్టల్ చరిత్రలో మరెన్నో లేని విధంగా డైట్ చార్జీలను 40%,కాస్మోటిక్ చార్జీలు 200% శాతం పెంచుతూ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకొని అమలుపరుస్తుందన్నారు.పెంచిన డైట్ చార్జీలలో భాగంగా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ సంక్షేమ హాస్టల్ లో అధికారులు ఇతర ప్రజాప్రతినిధులు గురుకుల రెసిడెన్షియల్ హాస్టలను వ్యక్తిగతంగా సందర్శించి అక్కడే విద్యార్థులతో కలిసి భోజనం చేసి పరిస్థితులను స్వయంగా అంచనా వేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని పాఠశాలలో 667.25 కోట్లతో మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.హాస్టల్ పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు ఆకునూరి మురళి అధ్యక్షతన స్టేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఏర్పాటుతోపాటు రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి కూడా శ్రీకారం చుట్టామన్నారు.ఈ నేపథ్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హాస్టల్లో మరింత ప్రమాణకమైన ఆహారాన్ని అందించే కార్యక్రమం తో పాటు మెరుగైన విద్యా బోధన అంశాలను పెంపొందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర యంత్రాంగం మొత్తం రాష్ట్రంలోని అన్ని గురుకుల సంక్షేమ హాస్టల్ కు ఈ పథకం అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు పడకల గదుల మంజూరు చేసి పేదరిక నిర్మూలనకు కృషి చేస్తూ పేదవాడి సొంత ఇంటి కలను సాకారం చేస్తామన్నారు. జిల్లాలో ఇంది రమ్మ ఇండ్లు సర్వే జరుగుతుందని, ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మునుపెన్నడు లేనివిధంగా జిల్లాను అభివృద్ధి చేస్తున్నామన్నారు.







### పిల్లలతో కలిసి భోజనం చేసిన మంత్రి

మరిపెడ తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల కాలేజీలలో కామన్ డైట్ మెనూ ప్రారంభించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి సరదాగా మాట్లాడుతూ అందుతున్న సౌకర్యాలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.టీజీ డబ్ల్యూ ఆర్ ఈఐఎస్ పాఠశాలలు సందర్శించి పిల్లలతో ముచ్చటించి, అందుతున్న సేవలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి విద్యా ఆరోగ్యం పరిశుభ్రత పరిరక్షణ కోసం రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకొని ఆరోగ్య, విద్యా తెలంగాణగా రూపొందించడం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో విద్యార్థుల సమస్యలు విని వాటిని వెంటనే పరిష్కరించవలసిందిగా అధికారులను ఆదేశించారు.

### ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత:రాంచంద్రునాయక్

ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ పేద విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ వారి అభ్యున్నతికి కృషి చేస్తుందన్నా రు. విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత చదువులతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కే.వీర బ్రహ్మాచారి,డీఎంహెచ్ వో మురళీధర్,మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్,కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,నూకల అభినవ్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్,మహబూబా బాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, కేసముద్రం,తొర్రుర్ వైస్ చైర్మెన్లు పెద్దబోయిన ఐలమల్లు,భట్టు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్,జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్,మూడు మండలాల ఇంచార్జి కాలం రవీందర్ రెడ్డి, మండల నాయకులు గంధసిరి అంబరీష, పానుగోతు రాంలాల్,సైదా, తహసీల్దార్ డి.సైదులు, మున్సిపల్ కమిషనర్ కే. నరేష్ రెడ్డి,ఎంపీడీవో విజయ,ఎంఈవో అనితా దేవి,మండల వైద్యాధికారి డా.గుగులోతు రవినాయక్, ప్రిన్సిపాళ్లు అరుణ శ్రీ, అనితా, దయాకర్, సోమాజీ, ఆర్ఐ శరత్ చంద్ర,సంబంధిత అధికారులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలి



కాటారం, డిసెంబర్ 14, మేజర్ సూర్య న్యూస్: దత్తాత్రేయ నవరాత్రుల్లో భాగంగా కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీదర్ బాబు సోదరుడు శ్రీను బాబు దంపతులు శనివారం ప్రత్యేక పూజలు,అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలు పండ్లరసాలతో అర్చకుల వేదమంత్రాలు మధ్య అభిషేకాలను నిర్వహించారు.స్వామివారి మూలవిరాట్ కు విశేష ఉపచార పూజలు నిర్వహించి దూపదీప నైవేద్యాలను సమర్పించారు.దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన చండి యాగంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు మంత్రి దంపతులకు తీర్థప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనం చేశారు.వివిధ ప్రాంతాల నుంచి సందర్శకులకు దేవాలయానికి విచ్చేసి దత్తుని సేవలో తరించారు. శ్రీను బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, దత్తాత్రేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరు పై చూపాలని వేడుకున్నట్లు తెలిపారు



## బాధితులకు మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్ చేయూత

కాటారం, డిసెంబర్ 14, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం లో వివిధ కారణాలతో అనారోగ్యం బాధపడుతున్న కుటుంబాలను కాటారం మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్ పరామర్శించి చేయూత అందించారు. కాటారం మండల కేంద్రంలోని గంట గూడెం, దుబ్బగూడెం ప్రాంతాలకు చెందిన కొండ దీప ముత్యాల పోచం, మ్యాడమ్ సమ్మయ్య కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేశారు. కాలనీలో తాగునీటికి ఇబ్బంది ఎదురవుతుందని ప్రజలు మొరపెట్టుకున్నారు. అక్కడ ఉన్న బోరు మోటర్ చెడిపోవడంతో, కొత్త బోర్ మోటార్ ఇప్పించి మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్ ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు జోడు శ్రీనివాస్, తోట బాబు, గంట శ్రవణ్, కొండగొర్ల వెంకటస్వామి, కొండ



తిరుపతి, గాలి సదవలి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీ ఏర్పాటు





ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 14 (మేజర్ న్యూస్): ఆర్యవైశ్య మహాసభ ములుగు మండల కమిటీ కాలపరిమితి ముగిసినందున ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కొమురవెల్లి రమేష్ ఆధ్వర్యంలో శనివారం నూతన కమిటీ స్థానిక శివాలయంలో ఎన్నుకోవడం జరిగింది.ఆర్యవైశ్య మహాసభ నూతన మండల అధ్యక్షుడిగా కొమురవెల్లి సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా యాంసాని సురేష్, కోశాధికారి యాద సంపత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ఆర్యవైశ్య సోదరులందరినీ సంఘటితం చేసి ముందుకు వెళ్తానని జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య కుల దైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి గుడి గురించి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కుమార్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాజాపా జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కొమురవెల్లి రమేష్, మండలంలోని ఆర్యవైశ్య సభ్యులందరూ హాజరయ్యారు

## మానవత్వం చాటిన పంచాయతి కార్యదర్శి సంతోష్



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 14,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఐపి ప్పగూడెం గ్రామ పంచా యతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న లకావత్ సంతోష్ నాయక్ రాయపర్తి మండలం కొలంపల్లి గ్రామ నివాసి సముద్రాల నాగమ్మ గత కొన్ని రోజుల నుంచి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నా విషయం తెలుసుసుకుని వెంటనే స్పందించి 5000 వేల రూపాయల ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు. అదేవిధంగా దాతలు ఉంటే (8179993802) నెంబర్ కు పోన్ పే చేయాలని సంతోష్ కోరారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులకు వెంటనే పే స్కేల్ వర్తింపజేయాలి

### ఎస్టీయూ రాష్ట్ర సంఘ ప్రధానకార్యదర్శి జి.సదానందం గౌడ్

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 14 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె ఐదవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సదానందం గౌడ్ పాల్గొని మాట్లాడుతూ మీ సమస్యలు మా దృష్టిలో ఉన్నాయని, తప్పకుండా త్వరలో ముఖ్యమంత్రితో మాట్లాడుతామని మీకు న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు, తమరి ఉద్యోగాలు రెగ్యులర్ అయ్యేవిధంగా రాష్ట్ర శాఖ తరపున పోరాటం చేస్తామన్నారు. రెగ్యులర్ అయ్యేలోపు పే స్కేల్, ప్రభుత్వ ఉద్యోగుల వలె మీకు కూడా సిసిఎల్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పిటిఐ లకు 12 నెలల వేతనం, ప్రతీ ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు, ఆరోగ్య భీమా 5లక్షలు, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు, 61 సం.లు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇప్పించే





బాధ్యత మా సంఘందే అని పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఏ.సదయ్య, ములుగు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్, ప్రధానకార్యదర్శి ఏళ్ల మధుసూదన్, కోశాధికారి పోరిక శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోలం క్రిష్ణయ్య, రమేష్, హన్మకొండ జిల్లా ప్రధానకార్యదర్శి రాంబాబు, ములుగు ఉపాధ్యక్షులు మూడ్ కసన్ సింగ్, ములుగు మండల అధ్యక్షులు మహ్మద్ హమీద్, వాజేడు మండల ప్రధానకార్యదర్శి పి.రవిచందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు లకావత్ బాలాజీ, ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, మహిళా అధ్యక్షులు జీవనప్రియ, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, రమేష్ సమన్వయకర్తలు స్వాతి, స్వప్నలత, ప్రవీణ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి మంచి పేరు తేవాలి

**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**పేద మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన వసతులు**

**కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం**

**డైట్ చార్జీలు 40శాతం పెంచడం చాలా సంతోషంగా ఉంది**

**మగ పిల్లల కంటే ఆడపిల్లలే బాగా చదువుతున్నారు**

**ఉపాధ్యాయులు విద్యార్థులను**

**తమ స్వంత బిడ్డలుగా భావించాలి**

**వ్యక్తిగతంగా వారి బాగోగులు చూసుకోవాలి**




జఫర్ గడ్, డిసెంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు కష్టపడి చదువుకొని కన్న తలదండ్రులకు, చదువుకున్న బడికి, పుట్టిన ఊరుకు పేరు ప్రఖ్యాతలు తేవాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు, నూతన మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల (బాలికలు)లో ఏర్పాటు చేసిన మెనూ లాంచింగ్ కార్యక్రమానికి జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పేద మధ్యతరగతి విద్యార్థులకు





గురుకులాల ద్వారా నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికీ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు డైట్ చార్జీలు 40శాతం, కాస్మోటిక్ చార్జీలు 200శాతం పెంచారాని తెలిపారు. ప్రతీ విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలని, వారికీ పౌష్టిక ఆహారం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పెంచిన చార్జీలతో విద్యార్థులకు వారంలో ఏ రోజు ఏ విధమైన భోజనం అందించాలని కొత్త మెనూ ఏర్పాటు చేసి నోటిస్ బోర్డుపై పెట్టడం జరిగిందని తెలిపారు. ఆ మెనూ ప్రకారమే ప్రతీ రోజు భోజనం అందించనున్నట్లు వెల్లడించారు. ఈ డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు రాష్ట్ర వ్యాప్తంగా 6లక్షల మంది విద్యార్థులకు వర్తించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ రోజు కచ్చితంగా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందే విధంగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తమ స్వంత బిడ్డలుగా భావించాలని, వ్యక్తిగతంగా వారి బాగోగులు చూసుకోవాలని తెలిపారు. ప్రతీ తల్లీ తన బిడ్డ కడుపు నిండా తిన్నదో లేదో అనే ఆలోచిస్తుంది. ఇకపై ఏ తల్లీ కూడా గురుకులాల్లో చదివే తన బిడ్డ తిండి విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. నేను కూడా 4వ తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ వరకు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్ లోనే చదువుకున్నానని తెలిపారు. హాస్టల్ లో ఎలాంటి పరిస్థితులు ఉంటాయో నాకు తెలుసని తెలిపారు. చదువులో ఆడపిల్లలే మెరుగైనా ఫలితాలు సాధిస్తున్నారని, కావున ఆడపిల్లలను చదువుకు దూరం చేయవద్దని తల్లిదండ్రులను కోరారు. మగ పిల్లలకంటే ఆడపిల్లలే చదువులో ముందు ఉంటున్నారని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని మంచిగా తినాలి, కష్టపడి చదవాలి తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి కలెక్టర్ , ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య, పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, ఆర్డీవో వెంకన్న, విద్యా శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా పొన్నం బిక్షపతి గౌడ్



టేకుముట్ల డిసెంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని కుందనపల్లి గ్రామానికి చెందిన అన్నం బిక్షపతి గౌడ్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను ఏకం చేసి బహుజన రాజ్యాధికారం తీసుకురావడానికి పునరంకితం కావాలని, రాబోయే రోజుల్లో రాజ్యాంగాన్ని రద్దుచేసి అన్నగారిన ప్రజలను బానిసలుగా చేయడానికి సిద్ధంగా కొన్ని రాజకీయ పార్టీలు కుట్రలు చేస్తున్నారని, అలాంటి పార్టీలకు బుద్ధి చెప్పాలంటే బహుజన సమాజ్ పార్టీని గ్రామీణ ప్రాంతాలలో బలోపేతం చేయడానికి ప్రతి



ఒక్కరు కృషి చేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు అని, రాబోయే రోజుల్లో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తానని పొన్ను బిక్షపతి గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు సంగి రవి, దూడపాక సుమన్,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం

**ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి**



టేకుమట్ల డిసెంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవ రెడ్డి పేట గ్రామానికి చెందిన బొడ్డు లక్ష్మి అనారోగ్యానికి గురై మరణించగా విషయం తెలుసుకున్న ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి మృతురాలి కుటుంబ సభ్యులను కలిసి, పార్థివ దేహాన్ని మోసి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మృతురాలు మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని, వారికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తూ ఆదుకుంటామని ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి అన్నారు. ఆయన వెంట బొజ్జపల్లి శంకరయ్య, సంగి చంద్రయ్య, సంగి అంజయ్య, లింగయ్య, సమ్మయ్య,రవి, సారయ్య, నరసయ్య, కొమురయ్య, పవన్, కళ్యాణ్,అశోక్,సంపత్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో ఎదిగి గమ్యాన్ని చేరాలి



## గురుకులంలో మౌలిక సదుపా యాలకు కృషి చేస్తా

## నూతన మెను ను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర

చిట్యాల, డిసెంబర్ 14 మేజర్ న్యూస్: ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నతంగా చదివి అనేక రంగాలలో తను ఎంచుకున్న గమ్యాన్ని చేరుకోవాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నూతనంగా ప్రవేశపెట్టిన మెనును ప్రారంభించారు. ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గత పాలకులు గురుకులాలను విస్మరించి విద్యార్థుల సమస్యలను పట్టించుకోకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడినారని అన్నారు. మెనూ ప్రకారం భోజన వసతులు కల్పించాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ ఛార్జ్ లను 40% పెంచిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను విద్యార్థులు వినియోగించుకొని క్రమశిక్షణతో చదువుతూ ఉన్నతమైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. తల్లి దండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా సంకల్పంతో ముందుకు సగాలన్నారు. కుటుంబంలో మహిళలు సంతోషంగా ఉంటే ఆ కుటుంబం ఎంతో చక్కగా ఉంటుందన్నారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు ఇబ్బందులు కలగ కుండా పర్యవేక్షణ చేస్తూ చూడాలన్నారు. పాఠశాలలో అసౌకర్యాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. గురుకుల పాఠశాలలో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, రెండు సెంట్రల్ లైటింగ్ సిస్టం విధానం, విద్యార్థుల సౌకర్యార్థం కోసం వాష్ రూములు, ప్లే గ్రౌండ్ కు మూడున్నర లక్షలతో మరమతు పనులు చేపించి వారంలో పనులు చేపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, జిల్లా కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొమురు, గుమ్మడి సత్యనారాయణ, డబ్బేట అనీల్, పర్లపెల్లి కుమార్, గడ్డం కొమురయ్య, బుర్ర లక్ష్మణ్, పుల్లూరి సతీష్, గుర్రపు తిరుపతి, బుర్ర శ్రీనివాస్, అరేపల్లి నరసింహారాములు, వైస్ ప్రిన్సిపాల్, పాఠశాల విద్యార్థినిలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.







# ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వం

## సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్

టేకుమట్ల, డిసెంబరు 14 మేజర్ న్యూస్ సూర్య : సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇచ్చిన ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. శనివారం ఆయన టేకుమట్ల మండల కేంద్రంలో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి అసంపూర్తిగా మాఫీ చేసిందని కల్యాణ లక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అని చెప్పి తులం బంగారం మాట మరచిందని అదేవిధంగా వికలాంగులకు వృద్ధులకు ప్రస్తుతం ఇస్తున్న పింఛన్లకు రెట్టింపు ఇస్తామని చెప్పి దాన్ని నేటి వరకు అమలు చేయలేదని సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ఆరోపించారు. అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమానంగా హక్కులు కల్పిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని మూలకు పడేసిందని అధికారం లోకి రాకముందు ధరణి వ్యవస్థను బంగాళాఖాతంలో కలుపుతామన్న కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు దాన్ని రద్దు చేయకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు గతంలో మాదిరిగా మండల జిల్లా రెవిన్యూ కోర్టులను ఏర్పాటు చేయాలని దాంతో భూ సమస్యలు



కొంతవరకు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఇస్తామన్న 2500 ను వెంటనే అమలు చేసి మహిళలకు న్యాయం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు సంగీ రాజు రాజశేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల ఎన్నిక

వేలేరు డిసెంబర్ 14 సూర్య న్యూస్ మండలంలోని షోడాషపల్లి,గుండ్లసాగర్ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలను ఎన్నుకున్నట్లు ఆసంఘం మండల అధ్యక్షుడు మనోజ్ కుమార్ తెలిపారు.షోడాషపల్లి గ్రామశాఖ అధ్యక్షుడిగా మ్యాక చిరంజీవి,ఉపాధ్యక్షుడిగా సురేష్, ప్రదానకార్యదర్శిగా మహేష్, కార్యదర్శిగా రమేష్, అధికార ప్రతినిధిగా దీలిప్,సహాయ కార్యదర్శిగా చిలుక రాజు, గుండ్లసాగర్ గ్రామశాఖ అధ్యక్షుడిగా టేకుల రవి,ఉపాధ్యక్షులుగా సమ్మయ్య, వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా వెంకటయ్య, కార్యదర్శిగా రాంచందర్,అధికార ప్రతినిధిగా జైపాల్ ను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షుడు బట్టు ధర్మేందర్ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 53 లక్షల చెక్కుల పంపిణీ



నెక్కొండ డిసెంబర్ 14: నెక్కొండ మండలంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు 53 లక్షల విలువైన చెక్కులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు తహసిల్దార్ రాజ్ కుమార్ తెలిపారు. నెక్కొండ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీసీలకు 27 మందికి, ఎస్టీలకు 17 మందికి, ఎస్సీలకు ఏడుగురికి, ఈబిసి ఒక్కరికి ,ముస్లిం మైనారిటీ ఒక్కరికి చొప్పున లబ్ధిదారులకు చెక్కులు అందించారు.

## డైట్,కాస్మొటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏసిపి తిరుపతి



గీసుగొండ డిసెంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు,పాఠశాలకు పేరుతేవాలని మామునూరు ఏసిపి తిరుపతి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ గృహాలు,పాఠశాలలలో ఏర్పాటు చేసిన డైట్,కాస్మొటిక్ చార్జీల పెంపు పెంపు కార్యక్రమాన్ని మామునూరు ఏసిపి తిరుపతి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లలకు అందించే డైట్ చార్జీలను ప్రభుత్వం 40 శాతం పెంచిందని,3వ తరగతి నుండి 7వ తరగతి వరకు నెలకు రూ.950 నుండి రూ.1330 పెంచిందని,8వ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులకు రూ.1100 నుండి రూ.1540,కాస్మొటిక్ చార్జీలు రూ.62 -200 వరకు పెంచిందని అన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా చదువుపై దృష్టి సారించాలని అన్నారు.కార్యక్రమంలో గీసుగొండ తహాసిల్దార్ ఎం.డి రియాజుద్దీన్, స్పెషల్ ఆఫీసర్ సురేష్,ఎస్.ఐ కె.కుమార్,వసతి గృహ సంక్షేమ శాఖ అధికారి కె.అర్జున్,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన గణపురం



### నేత్రపర్వంగా అయ్యప్ప మహా దివ్య పడిపూజ

### పెద్ద సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప మాలాధారణ భక్తులు

### పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర ఎమ్మెల్సీ సిరికొండ

### అయ్యప్ప మాలధారణ భక్తులకు భిక్ష, మహా అన్నదానం

గణపురం రూరల్, డిసెంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: అయ్యప్ప శరణు ఘోషలతో గణపురం మండల కేంద్రం మార్మోగింది. శనివారం కన్నె స్వామి సూర్యదేవర కార్తీక్ స్రవంతి దంపతుల ఆధ్వర్యంలో మహా దివ్య పడిపూజ ఘనంగా నిర్వహించారు. హనుమకొండ అయ్యప్ప దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీ పద్మనాభ గురుస్వామి చేతులమీదుగా మహా దివ్య పడిపూజ కార్యక్రమం కొనసాగింది. మహా దివ్య పడిపూజ సందర్భంగా స్థానిక ప్రాథమిక





పాఠశాల ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇనుగుర్తికి చెందిన భజన మండలి ఆధ్వర్యంలో భక్తి పాటలను ఆలపించారు. సుమారు రెండు గంటల పాటు మహా పడిపూజ కార్యక్రమం కొనసాగింది వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన అయ్యప్ప మాలదరణ భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్షతోపాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని సూర్య దేవర కార్తీక్, స్రవంతి దంపతులు నిర్వహించారు. మహా దివ్య పడిపూజ లో అన్ని కుటీరాల గురు స్వాములు, అయ్యప్ప మలదరణ భక్తులు పాల్గొన్నారు.మహా దివ్య పడిపూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ సిరికొండ మహా దివ్య పడిపూజ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శాసనమండలి ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదనా చారి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కార్యక్రమ నిర్వాహకులు సూర్యదేవర కార్తీక్ స్రవంతి దంపతులు వారిని ఘనంగా సన్మానించారు.

# ఎడ్యుకేషనల్ హబ్ గా పరకాలను చేస్తా

### విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### విద్యార్థులకు మెరుగైన వైద్య కల్పనే లక్ష్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల ,డిసెంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణ కేంద్రాన్ని ఒక ఎడ్యుకేషనల్ హబ్ గా మారుస్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో 5 కోట్ల రూపాయలతో నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాలను ఎడ్యుకేషనల్ హబ్ గా డెవలప్ చేస్తానని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయిందని, ఇండోర్ స్టేడియం, నూతన లైబ్రరీ ఏర్పాటు చేస్తానన్నారు. విద్యార్థుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,



అలాగే ఇప్పటికే రెసిడెన్షియల్ స్కూల్ లకు 40 శాతం డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని తెలిపారు. అన్ని కులాల పేద విద్యార్థులకు మెరుగైన వైద్య కల్పనే లక్ష్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. డిగ్రీ కళాశాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,వచ్చే అకాడమిక్ ఇయర్ లో ప్రారంభం చేయుటకు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామన్ డైట్ మెనూ ప్రారంభించిన ఎంపీడీవో ఆంజనేయులు




పరకాల రూరల్ డిసెంబర్ 14 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టల్స్ విద్యార్థులకు మిస్ చార్జీలు 40 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ప్రభుత్వ ఆదేశానుసారం శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్లో కామన్ మెనూ డైట్ హాస్టల్ వార్డెన్ అమృత రావు ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆంజనేయులు హాజరయ్యారు. వారు విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి కామన్ డైట్ మెనూ ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈసందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగం పై దృష్టి సారించి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుదని విధ్యార్థులు శ్రద్దగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫామ్ డైట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న డాక్టర్ ఏ అప్పయ్య డిఎంహెచ్ ఓ




హనుమకొండ డిసెంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య)రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం లోని అన్ని సంక్షేమ వసతి గృహా లలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యూనిఫామ్ డైట్ ప్రారంభోత్సవం లో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య, ఎస్సీ జూనియర్ కాలేజ్ హాస్టల్ టీవీ టవర్ హనుమకొండ కు చీఫ్ గెస్ట్ గా ఎలుకతుర్తి ఎంపీడీవో తో కలిసి ప్రోగ్రామ్ కు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ అప్పయ్య మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం పిల్లల సంక్షేమం ఆలోచించి 40% డైట్ చార్జెస్ పెంచిందని, దీని తో సమతుల్య ఆహారం అంది పిల్లలు మాల్ న్యూట్రిషన్ కి, రక్తహీనతకు గురికాకుండా ఉండి చదువుల పట్ల శ్రద్ధ వహించగలరని, ఆయన అన్నారు. అదే విధంగా ప్రపంచం లో దొంగలించబడనిది విద్య నే శ్రద్ధ తో చదివి ఉన్నత పౌరులు గా తయారు కావాలని సూచించారు.తర్వాత ముగ్గురు విద్యార్థు లతో ఆదిత్య ఐటిఐ, సాయి కిరణ్ ఎంబీఏ లతో కూడా మాట్లాడిపించారు. పిల్ల లతో కలిసి భోజనం చేసి, వంటగది ని పరిశీలించి వంటలు చేసి వడ్డించే వారికి ఆహార నియమాలను బోధించడం జరిగినది. ఈ కార్యక్రమం లో వెల్ఫేర్ ఆఫీసర్ రవికుమార్,ఎల్కతుర్తి ఎంపీడీవో విజయ్ కుమార్, వడ్డేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎట్టకేలకు కోనోకార్పస్ చెట్ల తొలగింపు







### 16వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల సర్వే
### బాలికల సంక్షేమ హాస్టల్లో కామన్ హెల్త్ డైట్ మెనూ ప్రారంభం
### రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్ మున్సిపల్ కమిషనర్ పి.శాంతికుమార్ పర్యవేక్షణలో

తొర్రూర్ డిసెంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు మున్సిపల్ పరిధిలోని చింతలపల్లి రోడ్ లోని సంక్షేమ బాలికల హాస్టల్ లో శనివారం రోజున రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్ తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కామన్ డైట్ హెల్త్ మెనూ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం మరియు కామన్ హెల్త్ డైట్ మెనూ ను అందించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అంతకముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను 16 వార్డ్ యందు చేస్తున్న వార్డ్ ఆఫీసర్లకూ పలు సూచనలు చేశారు .అనంతరం మెయిన్ రోడ్ డివైడర్ పైన ఉన్న క్రోనో కార్పస్ చెట్లను తొలగిస్తుండడంతో వాటి పనులను పర్యవేక్షించారు రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇల్లు.. అదే కాంగ్రెస్ నినాదం

### -9వ వార్డులో ఇంటింటి సర్వే
### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు.శంతన్ రామరాజు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్14,మేజర్ న్యూస్ (సూర్య):ప్రతి పేదోడికి ఇందిరమ్మ ఇళ్ళు..అదే కాంగ్రెస్ నినాదం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బిసి నేత శంతన్ రామరాజు అన్నారు. శనివారం నాడు ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభించారు. మెప్మా రీసోర్స్ ప్రతినిధి పత్తిపాక శైలజ, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యురాలు రామరాజు మేనకలతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం చుట్టడం బడుగు బలహీనవర్గాల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపిస్తోందన్నారు. గత పదేళ్ళలో అన్యాయానికి, దోపిడికి గురై నిరాశా నిస్పృహలతో ఉన్న తెలంగాణ సమాజాన్ని కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకొని ఆరు గ్యారంటీలతో వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిందన్నారు. ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తుల ఆధారంగా సర్వే నిర్వహిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో స్థానిక ఎమ్మెల్యే డా. భూక్య మురళీ నాయక్ సారధ్యంలో మహబూబాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవుతున్నాయ న్నారు.నూరు గజాల జాగ ఉన్న ప్రతి పేదోడూ ఈ పథకానికి అర్హుడే అని అన్నారు. కాబట్టి ఈ వారం రోజులు ప్రజలంతా తమతమ వివరాలను సేకరించేందుకు వచ్చే అధికారులకు అందుబాటులో ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ రాజ్యమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఇంటింటా సౌభాగ్యంతో తెలంగాణ సబ్బండ వర్గాలు సంబరాలు చేసుకుంటున్నార న్నారు. పదేళ్ళలో గత ప్రభుత్వం చెయ్యలేని అభివృద్ధి పనులు సంవత్సరంలోనే చేసి చూపిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీతోనే ఉంటారని ఆకాంక్షించారు. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు సైతం ప్రభుత్వ పథకాల అమలును గడపగడపకూ చేరవేయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షఫీ, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు సభ్యుడిని సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



శాయంపేట, డిసెంబర్ 14, ( సూర్య న్యూస్): శాయంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్ గా నియమించబడ్డారు. శనివారం ఆయన స్వగృహంలో చంద్ర ప్రకాష్ ను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు చిందం రవి, బాసాని మార్కండేయ, రంగు బాబు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణమైన విద్య, పౌష్టిక భోజన సదుపాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్దేశ్యం



### ఉన్నత ప్రమాణాలతో కార్పొరేటర్ స్థాయి విద్య భోధన అందిస్తున్నాం

### ప్రతిపక్షాల ఉచ్చులో ఆశ్రమ పాఠశాల సిబ్బంది పడకూడదు

### గతం కంటే నేడు మెరుగైన వసతులు కల్పిస్తున్నాం

### విద్యార్థు లతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ డిసెంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య)ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య బోధన, నాణ్యపరమైన భోజన సదుపాయాలను ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నేత్రుత్వం లో చేపట్టిన కార్యక్రమం లో భాగంగాకాజీపేట 63వ డివిజన్ బిసి బాలుర వసతి గృహం, హంటర్ రోడ్డు లోని మైనారిటీ బాలికల వసతి గృహ లలో రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాల లలో పెంచిన 40% ఛార్జిలను అమలును ప్రారంభించారు.ఎమ్మెల్యే ఆశ్రమ పాఠశాల లో భోజన శాల, తరగతి గదులను తనఖీ చేసి పరిశీలించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వసతి గృహాల లో చదువుకుంటున్న విద్యార్థులకు గత 16 సంవత్సరా ల నుండి ఉన్నటువంటి కాస్మెటిక్ చార్జీలను 200% పైగా పెంచడం జరిగిందన్నారు.అన్ని వసతి గృహాలు, గురుకుల విద్య సంస్థల లోని విద్యార్థిని, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత అవసరాలను అలాగే పేద సామాజిక ఆర్థిక నేపథ్యాల విద్యార్థుల పోషకాహార అవసరాలను తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చాలా ప్రత్యేక దృష్టిని సారించిందాన్నారు. ప్రపంచ స్థాయి విద్యా, పాఠ్యేతర మౌలిక సదుపాయాలను అందించడంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కాంప్లెక్స్ ఏర్పాటు వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల అభివృద్ధికై నిబద్ధతను చూపించడం జరిగినది.రాష్ట్రవ్యాప్తంగా ఏకరీతి ఆహార ప్రణాళికను ఏర్పాటు చేయడం, డైట్ తయారీ, సర్వింగ్ మెథడాలజీ యొక్క ప్రమాణీకరణ చేపట్టి తెలంగాణ రాష్ట్రం లోని ప్రతి మారుమూల వసతి గృహాలు, గురుకుల విద్య సంస్థల లోని విద్యార్థిని, విద్యార్థు లకు పోషణ కరమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుందని, ఈ విధమైన నిబద్ధత భారతదేశం లోనే మొదటిది, ప్రపంచం లోని ఏ దేశం లోనూ ఈ విధమైన కార్యాచరణ చేపట్టడం జరగలేదని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు.స్టోర్జ్ లే-అవుట్ కిచెన్ ఫ్లోర్ మేనేజ్ మెంట్ ప్రొవిజన్ ప్రొక్యూర్మెంట్, డిస్ట్రిబ్యూషన్ తో పాటు డైనింగ్ ఏరియా మేనేజ్మెంట్, ఫుడ్ సర్వింగ్ ప్రాక్టీస్ ల ప్రమాణీకరణ వంటివి ఆహార సరఫరా నాణ్యతను నిర్ధారిస్తుందని, ఆహారం లో ఎలాంటి కలుషితం కాకుండా, ఫుడ్ పాయిజనింగ్ వంటివి జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది.తదుపరి నెలల్లో ప్రణాళికా బద్ధమైన నిరంతర శిక్షణ, పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు.అనంతరం మైనారిటీ విద్యార్థులు వారి తల్లిదండ్రు లతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు,విద్యార్థులు, తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు నాణ్యతమైన ఆహారం అందించాలి



### కామన్ డైట్ మెనూ ప్రారంభించిన మండల పంచాయతీ అధికారి భాస్కర్

పరకాల రూరల్ డిసెంబర్ 14 మేజర్ న్యూస్: పరకాల పట్టణ కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమం హాస్టల్ వార్డెన్ ప్రశాంతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పంచాయతీ అధికారి భాస్కర హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలకు నాణ్యత మైన ఆహారం అందించాలని ఏడు సంవత్సరాల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆహార చార్జీలు 40% పెంచడం చాలా గొప్ప గమనీయమని. వ్యక్తిగత అలంకార చార్జీలు 200 శాతానికి పెంచడం హర్షనీయమని అన్నారు.అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థల బోర్డర్స్ వ్యక్తిగత శుభ్రత అవసరాలు మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల పోషక ఆహార



అవసరాలను ప్రభుత్వం దృష్టి సారించిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధమైన ఆహార పథకం అమలు మరియు ఆహార తయారీ మరియు వడ్డించే విధానాన్ని ప్రమాణీకరించడం, ప్రతి విద్యాసంస్థలో పోషకాహారంతో పాటు రుచికరమైన భోజనం అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థినిలు మరియు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నూతన గదుల నిర్మాణ దాతలకు సన్మానం

### ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్. కుందూరు రాజేందర్ రెడ్డి సమక్షంలో



తొర్రూర్ డిసెంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య)శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో తొర్రూర్ వికాస తరంగిణి శాఖ నిర్వహణలో నూతన గదుల నిర్మాణనానికి కైంకర్యం చేసిన వారిని మేమంటో శాలువాతో ఘనంగా సత్కరించిన ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి .
అలాగే "శాశ్వత శనివార అల్పాహార ప్రసాద కైంకర్య సేవలో "భాగంగా ఈ శనివారం తొర్రూర్ వాస్తవ్యులు మాజేటి పూర్ణ సూర్యరావు వెంకటలక్ష్మి రాజేశ్వరి దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా అల్పాహారం భక్తులకు వితరణ చేశారు .వీరి గోత్రనామాల ను అర్చకులు అర్చనలు చేసి ఆశీర్వచనం తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ కొత్త యాదగిరిరెడ్డి ప్రతాపని వెంకటేశ్వర్లు డాక్టర్ అనిల్ కుమార్ భూక్యా నాళ్ళ కృష్ణమూర్తి తమ్మి రమేష్ మాడుగుల రామూర్తి పాల్గొన్నారు. నూతన గదుల నిర్మాణానికి సహకరించిన డాక్టర్ స్వరూప్ కుమార్ దంపతులు దారం కుమారస్వామి దంపతులు వెంశెట్టి జగదీష్ దంపతులు మచ్చ సురేష్ ,చీదర వీరన్న తాటి కొండ రాజ్ గోపాల్ మా శెట్టి అశోక్ చిదిరాల శ్రీనివాస్ తదితరులకు వేంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులు వారిపై వారి కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని ఆ స్వామీ అ పార మైన కృపతో అష్టఐశ్వర్యములు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆ భగవంతున్ని ఆలయ కమిటీ తరపున కోరుకుంటున్నము.

## ఆరు గ్యారెంటీల పథకాలతో పూర్తిగా విఫలమైన రేవంత్ రెడ్డి సర్కార్

### బిఆర్ఎస్వి నాయకులు కొమ్ముల శివ



శాయంపేట,డిసెంబర్ 14,( సూర్య న్యూస్) : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇస్తానన్న ఆరు గ్యారెంటీ పథకాలలో పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ విమర్శించారు. శనివారం ధర్మ సమాజ్ పార్టీ చేస్తున్న రిలే నిరాహార దీక్ష కు మద్దతు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మాయమాటలతో గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నేర్చుకుండా ప్రజాపాలన పేరుతో తెలంగాణ ప్రజలను మోసగిస్తున్నారని అన్నారు.అధికారం చేపట్టి సంవత్సరం గడుస్తున్నా ఏ ఒక్క గ్యారంటీ కూడా అమలుచేయలేదని, ఉచిత బస్సు ప్రయాణం తో పేద, మధ్య తరగతి ప్రజలకు పూర్తిగా సద్వినియోగం కలగడం లేదని, ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు మాత్రమే ఉచిత బస్సు సౌకర్యం ఉపయోగపడుతుందని అన్నారు.ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తున్న ఉచిత విద్య, వైద్యం, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఎకరం వ్యవసాయ భూమి, ఉపాధి అవకాశం కల్పించి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల అమరేందర్, మస్కె మధు, బీసీ సంఘం నాయకులు దామర కొండ కొమురయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు అయికిల్ల దేవయ్య, బహుజన సంఘం అధ్యక్షులు మగ్గం సుమన్, అరికిల్ల వీరయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వంలో ఆర్థిక పారిశ్రామిక వ్యవసాయ రంగాలు దివాలా తీశాయి.

### సి పి ఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



హసన్ పర్తి, డిసెంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య). కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 10సంవత్సరాల నుండి అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామిక, వ్యవసాయ రంగాన్ని దివాళా తీశాయని సిపిఐ (ఎం )తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు.శనివారం హసన్ పర్తి మండల కేంద్రంలోని శుభమస్తు గార్డెన్స్ లో శనివారం హనుమకొండ జిల్లా సిపిఐ (ఎం ) పార్టీ బహిరంగ సభ జరిగింది.బహిరంగ సభకు ముఖ్య అతిదులుగా సిపిఐ (ఎం ) రాష్ట్ర కార్యదర్శి వీరభద్రం, సిపిఐ (ఎం ) కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు హాజరయ్యారు. ఈ సందర్బంగా వీరభద్రం మాట్లాడుతూ.. దేశంలో ఆర్థిక అసమానతలు పెద్ద ఎత్తున పెరిగాయని, ప్రజలు చెమటోడ్చి నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం అంబాని, అదానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా కట్టబెడుతుందని అన్నారు. ఈ సందర్బంగా జి. నాగయ్య మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులు రాష్ట్రాల హక్కులపై రాజ్యాంగంపై దాడి చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు అనేక ఆశలు పెట్టుకున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాలయాపన చేస్తుందని అన్నారు.హామీల అమలు కోసం సిపిఐ (ఎం ) పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శి చక్రపాణి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి,చుక్కయ్య,జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్, వాంకుడోట్ వీరన్న, వెంకట్, దీప,తిరుపతి, హసన్ పర్తి మండల కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు,పుల్ల అశోక్, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెమిస్ట్రీ ఫ్యాకల్టీ అయిన కూర్మ కి పీహెచ్ డి డిగ్రీ ప్రదానం చేయబడినది



హనుమకొండ డిసెంబర్ 14 మేజర్ న్యూస్ ( సూర్య)కూర్మ కెమిస్ట్రీ ఫ్యాకల్టీ కి తన వినూత్న పరిశోధన ను క్యాన్సర్ కణాల మందు లపై విజయ వంతం గా చేసినందు కు గాను పిహెచ్‌డి డిగ్రీ ప్రధానం చైతన్య (డీమ్డ్ టు బి యూనివర్శిటీ) హైదరాబాద్ ద్వారా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం రవీందర్ చేసినారు.శనివారం ప్రెస్ నోట్ లో రిజిస్ట్రార్ మాట్లాడుతూ రసాయన శాస్త్ర రిసెర్చ్ స్కాలర్ కూర్మ తన పిహెచ్‌డి థీసిస్ ని క్వినాక్సాలిన్ యొక్క డిజైన్, సింథసిస్ లింక్డ్ ఫైవ్ మెంబర్డ్ హెటెరో సైకిల్స్, వాటి బయోలాజికల్ ఎవాల్యుయేషన్ పేరు తో సమర్పించారని తెలిపారు. కూర్మ తన పరిశోధన పనిని డాక్టర్ బి శ్రీనివాస్, ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగం చైతన్య (డీమ్డ్ టు బి యూనివర్శిటీ) హైదరాబాద్ వారి పర్యవేక్షణ లో కొనసాగించారు.కూర్మ మూడు క్యాన్సర్ కణ తంతువుల ను నిర్మూలించే మందుల అన్వేషణ లో వారి ఇన్విట్రో యాంటీ క్యాన్సర్ చర్య కోసం సమ్మేళనాలను సంశ్లేషణ చేశారు. కార్యాచరణ ఫలితాలు ప్రామాణిక ఔషధం ఎర్లోటినిబ్ కంటే ఈ నూతన సమ్మేళనాలు మరింత శక్తివంతమైన కార్యాచరణను చూపించాయని సగర్వంగా తెలిపారు.ఈ సందర్భంగా కూర్మ కు పిహెచ్‌డి లభించడం పట్ల ప్రొఫెసర్ సుందర్ రామ్, ప్రొఫెసర్ క్రిస్టోఫర్ ప్రొఫెసర్ బి శ్రీనివాస్, ప్రొఫెసర్ నర్సింహ, ప్రొఫెసర్ జగదీష్,కూర్మ కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

# ప్రపంచంలో అత్యున్నత స్థానాల్లో భారతీయులు





### -విద్య, వైద్య రంగంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు

### -ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాల - విద్యార్థులతో పోటీపడే రోజులు రావాలి

### -రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ధర్మసాగర్ డిసెంబర్ 14 (మేజర్ న్యూస్) ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలకు వివిధ స్థాయిలో భారతీయులు అత్యున్నత స్థానాల్లో కొనసాగుతున్నారని రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ 11 వ వార్షికోత్సవ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సర్ గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అదరహో ఆరోహన్ 20 24 11వ వార్షికోత్సవంలో ఆయన వివిధ అంశాలపై మాట్లాడారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రపంచ చిత్రపటంలో అమెరికా దేశాధ్యక్షునికి మన భారతీయుడు ప్రసంగం ఉపన్యాసాలు రాయటం హర్షనీయమని అన్నారు. దేశంలో చాలీచాలని చదువులతోనే అనేకమంది ప్రపంచంలోని ప్రముఖ కంపెనీలకు పని చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. మైక్రోసాఫ్ట్ సీఈవో ,గూగుల్ సీఈవో, అమెరికా డిఫెన్స్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లో అనేకమంది భారతీయు లు అత్యున్నత స్థానంలో ఉన్నారని అన్నారు. చదువు సంస్కారం నేర్పటం తో పాటు ఉన్నత స్థానాలు చేర్చుతుందని విద్యార్థులు గుర్తించుకోవాలని ఆయన హితోపలికారు. తండ్రి స్థాపించిన పాఠశాల రాష్ట్రంలో 4వ స్థానంలో ఉందని నేడు ఆ పాఠశాలకు కొడుకులు సారథ్యం వహిస్తున్నారని రాష్ట్రంలో పాఠశాలను మొదటి స్థానానికి తీసుకురావాలని కడియం శ్రీహరి ఆకాంక్షించారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చి 70 సంవత్సరాల పైబడే అయినప్పటికీ నాణ్యమైన వైద్యం, విద్య అందడం లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. గతంలో డిగ్రీ ఉంటే ఏదో ఒక ఉద్యోగం వస్తుంది లేదా ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలనే ఆశలు ఉండేవని నేడు ఎంత మంచి డిగ్రీ ఉన్న వ్యక్తిగతంగా స్కిల్స్ లేకపోతే ఉద్యోగం పోను బ్రతుకుతెరువు కూడా లేదని అన్నారు. తాను ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్లో, నేడు తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ కు మంత్రిగా పనిచేసిన సమయంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకై అనేక చర్యలు తీసుకున్నామని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వపరంగా విద్యార్థులు కార్పొరేట్ స్థాయి విద్యను పేద విద్యార్థులకు అందించేందుకై వెయ్యికి పైగా గురుకులాలను ఏర్పాటు చేశామని అన్నారు. గురుకులాలతోపాటు, కేజీవీబీ లు, మోడల్ పాఠశాలలు, ప్రభుత్వ హాస్టల్లో నిర్వహించడంలో ముందున్నామని తెలిపారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ను పెంచాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మరో విశిష్ట అతిథి మాజీ విసి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ అమెరికా దేశం అధ్యక్షుడైన జోబయిడెన్ కు కరీంనగర్ జిల్లా హుజరాబాద్ ప్రాంతానికి చెందిన వినయ్ రెడ్డి ఉపన్యాసాలు వ్రాసే స్థాయిలో ఉన్నాడంటే దేశం గర్వపడే విషయమని అన్నారు. ప్రతి విద్యార్థి విద్యార్జన తో పాటు వ్యక్తిగత ప్రామాణికలు పెంచుకోవాలని విసీ సూచించారు. డిపిఎస్ పాఠశాల కరస్పాండెంట్ రవికిరణ్ రెడ్డి మాట్లడుతూ పాఠశాలను స్థాపించి న పది సంవత్సరాల్లో విద్యార్థులు అత్యున్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. డిపిఎస్ కరుణాపురం విద్యార్థులు ఐఐటి, ఎన్ఐటి ,మెడికల్, ఎన్డీఏ, డిఫెన్స్, సీట్లను సాధించడంతో పాటు అనేక పోటీ పరీక్షల్లో అత్యున్నత స్థాయిలో ఉన్నారని ఈ పాఠశాల విద్యార్థి ఎన్డీఏ నావెల్ ఆఫీసర్గా ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ఫుట్బాల్, వాలీబాల్ తదితర క్రీడల్లో సైతం రాష్ట్రంలో ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. పాఠశాల 11 వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన ప్రారంభ ఉపన్యాసం చేస్తూ పాఠశాల జిల్లా స్థాయిలో నంబర్ వన్ గా ఉందని రాష్ట్రంలో నాలుగో స్థానంలో ఉందని ఆయన తెలిపారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాలతో పాటు ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులు ఉండటం కళాశాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. విద్యార్థుల వ్యక్తిగత ప్రామాణికతల పెంచడంతోపాటు పోటీ పరీక్షల్లో నెగ్గెందుకై ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు రచనా రాజిరెడ్డి, ప్రిన్సిపల్ ఇన్నారెడ్డి, వైస్ చైర్మన్ రవికిరణ్ రెడ్డి, రాకేష్ రెడ్డి పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గురుకు ల విద్యాలయాలలో యూనిఫామ్ డైట్ ప్రోగ్రాం



హనుమకొండ డిసెంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ ప్రభుత్వ%శీ%, సాంఘిక సంక్షేమ గురుకులా ల విద్యాలయాల సంస్థ హైదరాబాద్ వారి ఉత్తర్వుల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యాజమాన్యాల గురుకు ల విద్యాలయాల లో యూనిఫామ్ డైట్ ప్రోగ్రాం శనివారం నిర్వహించారు.దీని లో భాగంగా సాంఘిక సంక్షేమ గురుకులా ల పాఠశాల ల కళాశాల ల బాలికలు వరంగల్ వెస్ట్ నందు ఘనంగా యూనిఫామ్ డైట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాని కి ఏం దాస్ డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్, డి ఆర్ డి ఏ హనుమకొండ జిల్లా ముఖ్యఅతిథి గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాని కి పర్యవేక్షకులు గా సునీల్ కుమార్ వ్యవసాయ అధికారి అయినవోలు మండలం వారు వ్యవహరించారు. ఇట్టి కార్యక్రమాని కి అధ్యక్షత వహించిన ఏ సుభాషిని దేవి ప్రభుత్వం ప్రకటించిన మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు గణనీయమైన పెంపు. మన విద్యార్థుల కు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు.అలాగే విద్యార్థినులు అనేక పోటీలలో పాల్గొని సాధించిన విజయాలను ఉదాహరించినారు.ప్రస్తుతం ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు, కాస్మటిక్ చార్జీలు పట్ల తల్లిదండ్రులు,విద్యార్థిని లు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ముఖ్య అతిథి మాట్లాడుతూ ప్రభుత్వం గురుకుల విద్యార్థుల మీద ప్రభుత్వ నిధులు వెచ్చిస్తున్న తీరును వివరిస్తూ విద్యార్థులు కష్టపడి చదువుతూ తమ గమ్యాన్ని చేరుకోవాలని తెలియజేశారు. పాఠశాల కళాశాల విద్యార్థినిలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తదనంతరం తల్లిదండ్రుల కు, విద్యార్థుల కు పౌష్టికాహారం తో భోజనాలు ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమం లో పాఠశాల, కళాశాల పేరెంట్స్ కమిటీ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గురుకుల పాఠశాలలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవు








**పేద మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం**

**డైట్ చార్జీలు 40శాతం పెంచడం చాలా సంతోషంగా ఉంది**

**ప్రతీ తల్లీ తన బిడ్డ కడుపు నిండా తిన్నదో లేదో అనే ఆలోచిస్తుంది**

**ఉపాధ్యాయులు విద్యార్థులను తమ స్వంత బిడ్డలుగా భావించాలి**

ధర్మసాగర్ డిసెంబర్ 14 (మేజర్ న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ఉండని గురుకుల పాఠశాలలో ఎక్కడా లేవని కడియం శ్రీహరి అన్నారు ధర్మసాగర్ మండలం కరుణాపుర గ్రామంలో జేపి పాఠశాలలో నిర్వహిస్తున్న బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలోని పేద మధ్యతరగతి విద్యార్థులకు గురుకులాల ద్వారా నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికీ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  విద్యార్థులకు డైట్ చార్జీలు 40శాతం, కాస్మోటిక్ చార్జీలు 200శాతం పెంచారాని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి  తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు, నూతన మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా కరుణాపురంలోని బీసీ గురుకుల పాఠశాల (బాలికలు) లో ఏర్పాటు చేసిన మెనూ లాంచింగ్ కార్యక్రమానికి జనగామ జిల్లా జాయింట్ కలెక్టర్ రోహిత్ సింగ్ తో  కలసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలని, వారికీ పౌష్టిక ఆహారం అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పెంచిన చార్జీలతో విద్యార్థులకు  వారంలో ఏ రోజు ఏ విధమైన భోజనం అందించాలని కొత్త మెనూ ఏర్పాటు చేసి నోటీస్ బోర్డుపై పెట్టడం జరిగిందని తెలిపారు. ఆ మెనూ ప్రకారమే ప్రతీ రోజు భోజనం అందించనున్నట్లు వెల్లడించారు. ఈ డైట్ మరియు కాస్మోటిక్ చార్జీల పెంపు రాష్ట్ర వ్యాప్తంగా 6లక్షల మంది విద్యార్థులకు వర్తించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ రోజు కచ్చితంగా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందే విధంగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తమ స్వంత బిడ్డలుగా భావించాలని, వ్యక్తిగతంగా వారి బాగోగులు చూసుకోవాలని తెలిపారు. ప్రతీ తల్లీ తన బిడ్డ కడుపు నిండా తిన్నదో లేదో అనే ఆలోచిస్తుంది. ఇకపై ఏ తల్లీ కూడా గురుకులాల్లో చదివే తన బిడ్డ తిండి విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. నేను కూడా 4వ తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ వరకు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టల్ లోనే చదువుకున్నానని తెలిపారు. హాస్టల్ లో ఎలాంటి పరిస్థితులు ఉంటాయో నాకు తెలుసని తెలిపారు. చదువులో ఆడపిల్లలే మెరుగైనా ఫలితాలు సాధిస్తున్నారని, కావున ఆడపిల్లలను చదువుకు దూరం చేయవద్దని తల్లిదండ్రులను కోరారు. మగ పిల్లలకంటే ఆడపిల్లలే చదువులో ముందు ఉంటున్నారని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని మంచిగా తినాలి,  కష్టపడి చదవాలి తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విద్యార్థుల కల్చరల్ కార్యక్రమాలు సూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన పిరమిడ్స్ సాహసపెతంగా నిర్వహించారు ఈ సందర్భంగా పిఈటి గీతను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, పాఠశాల ప్రిన్సిపల్ ఎం అంజలి, వైస్ ప్రిన్సిపల్ సౌభాగ్యవతి, వార్డెన్ సుజాత, గీత, సునీత, రాజుల తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు . విద్యార్థులు, తల్లిదండ్రులు,  పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థుల కొరకు పౌష్టికాహార మెనూ ప్రారంభం వరంగల్ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు





వరంగల్ ప్రతినిధి డిసెంబర్14 మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము  ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ మరియు తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ వసతి గృహాల విద్యార్థినీ విద్యార్థుల కొరకు నూతనంగా ప్రవేశపెట్టిన పౌష్టిక ఆహార మెనూ ను కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వరంగల్ వారి ఆదేశాలనుసారం ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు శనివారం బీసీ వెల్ఫేర్ బాలికల వసతిగృహము న్యూ శాయంపేట నందు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పౌష్టిక ఆహార డైట్ ను 40 శాతం అదనంగా,పిల్లల కాస్మోటిక్ అవసరాలను 200 శాతం పెంచడము జరిగినదని తెలిపారు.ఈ నూతనంగా సవరించిన డైట్ ను పిల్లలకు అందించి వారి శారీరక,మానసిక అభివృద్ధికి దోహదపడేటట్లు వసతి గృహ నిర్వాహకులు నిర్వహించాలని కోరారు.పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత,సురక్షితమైన నీటిని, కలుషితం గాని ఆహారమును తీసుకోవాలని కోరారు. డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మాట్లాడుతూ పర్సనాలిటీ డెవలప్మెంట్,మానసిక ఒత్తిడి, విద్యకు సంబంధించిన మెలుకువలపైన వివరించడం జరిగింది అన్నారు.పేరెంట్స్ కమిటీ నుండి వచ్చిన సరోజ మాట్లాడుతూ పిల్లలు సమయమును సద్వినియోగం చేసుకొని ఉన్నతమైన స్థితికి చేరాలని కోరారు.హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణవేణి వసతి గృహ వంటశాలను,స్టోర్ రూములను , భోజనశాలను చూపించడం జరిగింది.పిల్లలకు అందిస్తున్న సేవల గురించి వివరించడం జరిగింది.అనంతరం విద్యార్థులతో మాట్లాడిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ఆహ్వానిత అధికారులు భోజనాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ సింగ్ డిప్యూటీ డిఎంహెచ్వో వర్ధన్నపేట,డిప్యూటీ డెమో అనిల్ కుమార్,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కృష్ణవేణి, విద్యార్థినిల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్ద పెండ్యాల లో దళిత హక్కుల ఉద్యమ రెండవ మహాసభల కరపత్రం ఆవిష్కరణ



ధర్మసాగర్ డిసెంబర్ 14 (మేజర్ న్యూస్) దళిత హక్కుల ఉద్యమ రెండవ మహాసభల కరపత్రాన్ని ధర్మసాగర్ మండలం పెండ్యాల గ్రామంలో సిపిఐ నేతలు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్లేష్ , మనోహర్ లు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాల పూర్తయినప్పటికీ దళితుల అభ్యున్నతి కోసం మాత్రం ఎవరు పాటుపడటం లేదని వారు దళిత నిమ్నజాతి వర్గాలను నేటికీ ఓటు వేసేవారుగానే పరిగణిస్తున్నారు తప్ప సమన్యాయం కల్పనలో ప్రభుత్వాలు వెనుకబడిపోయాయని వారు 2025 జనవరి 5, 6 ,7 తేదీల్లో మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ హైదరాబాద్ లో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ అనుబంధ సంఘం డిహెచ్పిఎస్ మండల కార్యదర్శి రాజారత్నం , మనోహర్, దేవా , దేవయ్య, గోకుల రాజయ్య, హసన్పర్తి మండల ఉపాధ్యక్షుడు బోడుగే కమలాకర్ ,రాస మల్ల దీన, కొత్తపల్లి బిక్షపతి ,ఆకారపు నాగయ్య, జిట్ట కుమార్, అగస్టీన్ ,రాహుల్ ,శ్రీనివాస్ హర్షత్ తదితరులు పాల్గొన్నారు

## హసన్పర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత దయాబెటిక్ సెంటర్ వైద్య శిబిరం



హసన్పర్తి , డిసెంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య). ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్ సేవలు విస్తరించయని జి ఎల్ టి డాక్టర్ దివ్య కుమార్ అన్నారు. శనివారం హసన్పర్తి లోని అంగన్వాడి సెంటర్లలో గర్భిణీలకు ఉచిత డయాబెటిక్ పరీక్షలు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లయన్స్ క్లబ్ సమాజా సేవలో ముందుంటుందని అన్నారు. దేశంలోని పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలకు, ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం, విద్యార్థులకు ఉచిత నోట్ బుక్కులు, స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలకు వైద్య పరీక్షలు, షుగర్ టెస్టులు, హెచ్ బి పర్సెంటేజీలను నిర్వహించారు. హసన్పర్తి లైన్స్ క్లబ్ అధ్యక్షుడు ఈ కృపాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బండారి శేఖర్, ఎన్ కుమారస్వామి, లయన్స్ క్లబ్ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యగిరి స్వామి దేవాలయాన్ని దర్శించుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి



శాయంపేట,డిసెంబర్ 14,( సూర్య న్యూస్) : మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయాన్ని పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఆయనకు దేవాలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి స్వామివారి శేష వస్త్రంతో సన్మానించినారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మాట్లాడుతూ శ్రీ మత్స్యగిరి స్వామి చాలా మహిమగల దేవుడని దేవాలయాన్ని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.

## నూతన ఏసీపీని సన్మానించిన కాటన్ ఇండస్ట్రీస్ యజమాన్యం

## కాటన్ ఇండస్ట్రీస్ ను పరిశీలించిన రాష్ట్ర కాటన్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి



పరకాల రూరల్ డిసెంబర్ 14 మేజర్ న్యూస్: తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ధనలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్. హనుమాన్ కాటన్ ఇండస్ట్రీస్ ను పరిశీలించారు. అనంతరం పరకాల అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సతీష్ బాబును . బొమ్మినేని రవీందర్ రెడ్డి మరియు ధనలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్ యజమాని ఎర్రం రామన్న. హనుమాన్ కాటన్ ఇండస్ట్రీస్ యజమాని బాబురావు. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. వారికి ఏసిపి సతీష్ బాబు కృతజ్ఞతలు తెలియజేశారు.

# దేవాలయంలో ప్రశాంతత దొరుకుతుంది-ఎమ్మెల్యే కడియం





## కడియం శ్రీహరి ఎప్పుడు మాకు గురువుగా నే ఉన్నారు హన్మకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ధర్మసాగర్ డిసెంబర్ 14 (మేజర్ న్యూస్) ఎక్కడ దొరకని ప్రశాంతత దేవాలయంలోనే దొరుకుతుందని రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండలం కరుణాపూర్ గ్రామంలోని క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సంగాల పాల్సన్ రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఇరువురు ఎమ్మెల్యేలు భక్తులనుద్దేశించి మాట్లాడారు. సంఘాల పాల్సన్ రాజు దేవాలయ నిర్మాణానికి ఎంత కష్టపడ్డాడో చూసిన వారికే తెలుస్తుందని, దేవుడు ఆయన మొరను ఆలకించి తన స్వప్నంలో చూపిన విధంగానే దేవాలయ నిర్మాణం చేయడం సాధ్యమైన విషయం కాదని అన్నారు. ఈ దేవాలయం ఆసియా ఖండంలోనే ప్రఖ్యాతిగాంచిందని ఈ దేవాలయం ఉన్నంతవరకు సంఘాల పాల్సన్ రాజు చరిత్ర పుటల్లో నిలిచిపోతాడని అన్నారు. చర్చ అంటే క్రైస్తవులు మాత్రమే వస్తారని నేడు కరుణాపురం క్రీస్తు జ్యోతి మందిరానికి క్రైస్తవేతరులు సైతం ప్రార్థన జరుపుకోవడానికి రావడం హర్షినియమని కడియం శ్రీహరి కొనియాడారు. అంతర్జాతీయ ప్రమానాలతో నిర్మించిన ఈ దేవాలయ నిర్మాణం ఒకేసారి 30 వేల మంది భక్తులు కూర్చొనియడానికి వీలుగా ఉందంటే ఇది అద్భుతమైన కట్టడమేనని ఆయన కొనియాడారు. క్రైస్తవత్వం అంటే మతం కాదని క్రీస్తు బోధనలు జీవిత సత్యాలను చూపించడంతోపాటు విశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చుని తత్వాన్ని చెప్తుంది అని కడియం శ్రీహరి అన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కడియం శ్రీహరి జిల్లా అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాడని కొనియాడారు. జిల్లా అభివృద్ధి కోసం ఆయన విజన్ చూస్తే ఆయన ఎప్పటికీ గురువే మేము ఎప్పటికీ ఆయన శిష్యులమే అని ఎంఎల్ఏ రాజేందర్ రెడ్డి కొనియాడారు. హనుమకొండ జిల్లాలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన ఈ దేవాలయం ఎందరికో ఆశ్రయాన్ని ఇవ్వడంతోపాటు భక్తిని పెంపొందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసీ క్రిస్మస్ వేడుకలను ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ఇరువురు అడ్వాన్స్ క్రిస్మస్ శుభాకాంక్షలు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగాల పాల్సన్ రాజు తో పాటు డాక్టర్ గోపు జయప్రకాశ్ రెడ్డి, ఆల్ ఇండియా కాంగ్రెస్ మైనార్టీ వైస్ చైర్మన్ అనిల్ థామస్, ఏఐసిసి నేషనల్ కోఆర్డినేటర్ పులి అనిల్, క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం వైస్ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, గోపాల్ రెడ్డి, రమేష్, ఆరోగ్యం, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లిప్‌కార్ట్ సప్లై చైన్ ఆపరేషన్స్ అకాడమీ శిక్షణ

వరంగల్ , డిసెంబర్ 14, మేజర్ న్యూస్స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, ఇ కామర్స్ సప్లై చైన్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి సర్టిఫై చేయడానికి మార్గదర్శక చొరవగా 2021లో సప్లై చైన్ ఆపరేషన్స్ అకాడమీ (ఎస్ సీఓఏ)ని స్థాపించిందనిఫ్లిప్‌కార్ట్ రీ కామర్స్ హెడ్ హేమంత్ బద్రీ తెలిపారు. వేగంగా పెరుగుతున్న ఇ కామర్స్ సెక్టార్‌లో విజయం సాధించడంలో స్థానిక సరఫరా గొలుసు పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో వారికి సహాయం చేయడానికి తక్కువ స్థానిక పరివాహక ప్రాంతాల నుండి యువకులకు (ఎస్ సీఓఏ)ఉచిత, పరిశ్రమ సంబంధిత శిక్షణను అందిస్తుందన్నారు. 2024లో 3,000 మంది అభ్యర్థులకు 20 శాతం మంది మహిళలతో ఎస్ సీఓఏశిక్షణ ఇచ్చిందన్నారు. , వైవిధ్యం, చేరికపై ఫ్లిప్‌కార్ట్ నిబద్ధతను వివరిస్తుందని, ఫ్లిప్‌కార్ట్ సౌకర్యాలు ఆన్‌లైన్ క్లాస్‌రూమ్ సెషన్‌లలో 45 రోజుల హ్యాండ్-ఆన్ అనుభవం ద్వారా పాల్గొనేవారు వాస్తవ ప్రపంచ కార్యాచరణ నైపుణ్యాలను పొందుతారన్నారు. ఇ కామర్స్ ప్రయాణంలో మిలియన్ల కొద్దీ స్థానిక కంపెనీలకు సహాయం చేయడానికి , దేశం యొక్క సమ్మిళిత ఆర్థిక వృద్ధికి సహకరించడానికి దృఢంగా కట్టుబడి ఉందిసప్లై చైన్ ఆపరేషన్స్ అకాడమీ (ఎస్ సీఓఏ) విద్యార్థులు మరియు కాబోయే నిపుణులకు ఇ-కామర్స్, రిటైల్ మరియు వేర్‌హౌసింగ్‌లో వృత్తులకు సంబంధించిన ఉపయోగకరమైన నైపుణ్యాలను అందించడానికి ప్రయత్నిస్తుందని చెప్పారు.

# పౌష్టికాహారంతోనే మనోవికాసం



## పౌష్టికాహారంతోనే మనోవికాసం మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ

కొత్తగూడ డిసెంబర్ 14 (మేజర్ న్యూస్ (సూర్య) పౌష్టికాహారంతోనే మనోవికాసం పొందాలని కొత్తగూడ మండల విద్యాశాఖ అధికారిగుమ్మడిలక్ష్మి నారాయ ణపేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో డైట్ చార్జీలు పెంచినందుకు గానూ శనివారం రోజున పోస్ట్ మెట్రిక్ వసతిగృహంలోడైట్ ఫెస్టివల్,నిర్వహించారు. విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు చికెన్,తోవడ్డించారు. కళాశాలవిద్యార్థుల డైట్ చార్జీలు 40% అనగా ఒక్కొక్కరికి నెలకు 1500 నుండి 2100 పెరిగినవిఅనిఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన మండల విద్యా శాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కొత్త మెనూ ప్రకారంసంపూర్ణపౌష్టికాహారంపథకంవినియోగించుకుంటూ విద్యార్థులు మనో వికాసం పొందాలని సూచించారు. విద్యలో తమ లక్ష్యాలను సాధించాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ కరుణాకర్, ఏ ఎన్ ఎం కౌసల్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే ఆల్ రౌండర్స్ గా ఉంటారు

### డైట్ కాస్మటిక్ చార్జీల పెంపుతో ప్రభుత్వంపై అదనపు బారం

### జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ సుభద్రా దేవి




శాయంపేట, డిసెంబర్ 14, ( సూర్య న్యూస్ ) : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులే ఆల్ రౌండర్ గా ఉంటారని, గురుకులాలలో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని ప్రభుత్వం అందిస్తుందని, తల్లిదండ్రులు గురుకులాలపై ఏ విధమైన అపోహలు పెట్టుకోవద్దని బయోడైవర్సిటీ ఆఫ్ జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ వివిఎల్ సుభద్ర దేవి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాలలో, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో డైట్ చార్జీల పెరుగుదల ప్రారంభ కార్యక్రమాన్ని ఆయా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లు రేవతి, రజని అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ సుభద్ర దేవి,డిస్ట్రిక్ట్ బాయిలర్ ఇన్స్పెక్టర్ నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఆహ్లాదకర వాతావరణం కనిపించిందని, విద్యార్థులలో క్రమశిక్షణ ఉందని తెలిపారు.గురుకుల పాఠశాల తనిఖీలో ఎలాంటి లోపాలు కనిపించలేదని అన్నారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం 40% డైట్ చార్జీలు, 200% కాస్మెటిక్ చార్జీలు పెంచడంతో రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది లక్షల విద్యార్థులకు 470 కోట్ల అదుపు భారం పడనుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, దేశ భవిష్యత్తుకు విద్యార్థులే మూలమని విద్య కోసం ఖర్చు పెడుతున్నారని గుర్తు చేశారు. విద్యార్థులు కూడా బాధ్యతగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం టాస్క్ ఫోర్స్ ద్వారా ఎప్పుడైనా తనిఖీలు చేయవచ్చని, తనిఖీలలో లోపాలు కనిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ఆల్ రౌండర్ గా నిలవాలని కోరారు. సెల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు తెలియజేశారు.ఈ సందర్భంగా గురుకుల విద్యార్థులు ప్రదర్శించిన మైమ్ షో ను చూసి అభినందించారు.అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణీంద్ర,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 5 క్వింటాన్ల పిడిఎఫ్ బియ్యం పట్టివేత, ఒకరిపై కేసు నమోదు



శాయంపేట, డిసెంబర్ 14, ( సూర్య న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దారిద్ర రేఖకు దిగువనున్న ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సరఫరా చేసే బియ్యాన్ని దళారులు  కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయించడానికి నిల్వ చేయగా పక్క సమాచారం మేరకు బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.... మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన నర్రావుల అంకుస్ గ్రామ గ్రామాన తిరుగుతూ గ్రామ ప్రజల నుండి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేయగా 5 క్వింటాళ్ల బియ్యాన్ని మైలారం గ్రామ శివారులోని వాటర్ ట్యాంక్ వద్ద నిలువ చేసుకున్నాడు. అట్టి బియ్యాన్ని ఎక్కువ ధరకు విక్రయించడానికి సిద్ధపడుతుండగా పక్కా సమాచారం మేరకు పోలీసులు దాడి చేయగా 5 క్వింటాల పిడిఎఫ్ బియ్యం లభ్యమైంది. పంచనామా చేసి బియ్యాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి,అంకుస్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ వెంకట్రామ్ నాయక్, పిసి నాగరాజు పాల్గొన్నారు.

## జనగామ బాలుర గురుకుల విద్యాలయంలో ఆనంద కేళి

### జనగామ బాలుర గురుకుల విద్యాలయంలో ఆనంద కేళి

### డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుపై హర్షం

### థాంక్యూ సీఎం సార్ అని విద్యార్థుల కేరింతలు




జనగామ డిసెంబర్ 14 (మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణలోని సంక్షేమ గురుకులాలు, వసతిగృహాల విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారాన్ని అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం హర్షనీయమని ఏఆర్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని బాలుర గురుకుల విద్యాలయంలో గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుపై విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు తెలియజేయడానికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మొదటగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఆర్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని, విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలని డైట్, కాస్మోటిక్ ఛార్జిలను పెంచారన్నారు. అలాగే ఈ నిధులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించే ఏర్పాట్లు చేయడం విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ఈ సారి 40శాతం డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో రాష్ట్రంలోని 7 లక్షల 65వేల 705 మంది విద్యార్థులకు న్యాయం జరుగుతుందని అన్నారు. పెరిగిన ధరల నేపథ్యంలో విద్యార్థుల ఇబ్బందుల దృష్ట్యా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శితో పాటు గురుకలాల పలు శాఖల కార్యదర్శులకు విద్యార్థుల పక్షాన ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి పేరెంట్స్ కమిటీ చైర్మన్ బాషిపాక ఎల్లేష్ కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన డైట్ మెనూ చాట్ ను, అలాగే హ్యాండ్ బుక్ ఫర్ గవర్నమెంట్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ డైట్ కిచెన్, స్టోరేజ్ ప్రోటోకాల్ కు సంబంధించిన 193 పేజీల బుక్ ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు థాంక్యూ సీఎం సార్ అని కేరింతలేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రవీందర్, నరసింహులు అధ్యాపకులు నరేంద్ర రాకేష్ శర్మ జైన్ ఆప్రిత పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ నరేష్ ప్రధాన కార్యదర్శి రమేష్ సహాయ కార్యదర్శి శారద బోధన అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు గురుకులం సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తెలంగాణ ప్రభుత్వ గురుకులాలు







### గురుకులాల విద్యార్థుల భవిష్యత్తుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

### కామన్ డైట్ మెనూ ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్  సోదా అనిత రామకృష్ణ

పరకాల రూరల్ డిసెంబర్ 14 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ గురుకులాలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నడిపిస్తున్నాయని విద్యార్థుల భవిష్యత్తుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ఆత్మకూర్  పరకాల  మాతృశ్రీ స్కూల్లో లో జరిగిన తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గురుకులాల బాట కామన్ డైట్ మెనూ చార్జీల లాంచింగ్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.  ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదాఅనిత రామకృష్ణ ప్రారంభించారు.  ఈ సందర్భంగా పరకాల మున్సిపల్ చైర్మన్  సోదా అనిత రామకృష్ణ మాట్లాడుతూ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన సిద్ధాంతం ప్రకారం సమీకరించు బోధించు పోరాడు అని ఆయన బాటలో విద్యార్థిని, విద్యార్థులు అందరూ అదే బాటలో నడుచుకొని భావితరాలకు ఉన్నత విద్య అభ్యసించి ముందుకు సాగే విధంగా నడుచుకోవాలని, అలాగే విద్యార్థులను ప్రతిభవంతులను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాల విద్యార్థిని, విద్యార్థులను ప్రతిభావంతులను చేయడమే కాంగ్రెస్ పార్టీ  ప్రజాపాలన ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తక్కల్లపల్లి స్వర్ణలత, పరకాల మండల ఎంఈఓ రమాదేవి , పరకాల ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ తాతాజీ. మున్సిపల్ కౌన్సిలర్స్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, మార్క ఉమా రఘుపతిగౌడ్,ఏకు రాజు, మార్కెట్ డైరెక్టర్ బొమ్మకంటి రుద్రమదేవి చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు జూపాక కిషన్ పాఠశాల కళాశాల ఉపాధ్యాయురాలు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్



పరకాల రూరల్ డిసెంబర్ 14 మేజర్ న్యూస్:పరకాల పట్టణ  వాస్తవ్యులు సాదు సుమలత- సత్య  కుమార్తె హారిక-అరుణ్ కుమార్ ల వివాహ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ పాల్గొని నూతన నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శు భాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు నూతన వధూవరులనుమున్సిపల్ కౌన్సిలర్స్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, మార్క ఉమా రఘుపతి గౌడ్, ఏకు రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొమ్మ కంటి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపాక కిషన్ ఆశీర్వదించారు.

## నేడు జిల్లాస్థాయి బాలబాలికలకు కబడ్డీ పోటీలు

### కబడ్డీ అసోసియేషన్ పరకాల జోన్

### అధ్యక్షులు పసుల రమేష్



పరకాల రూరల్ డిసెంబర్ 14 మేజర్ న్యూస్: ఆదివారం ఉదయం 9 గంటలకు పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో కబడ్డీ అసోసియేషన్ పరకాల జోన్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా స్థాయి బాలబాలికలకు వన్డే టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ పోటీలలో ఎంపికైన వారు రాష్ట్ర స్థాయిలో పాల్గొంటారని కబడ్డీ అసోసియేషన్ పరకాల జోన్ అధ్యక్షుడు పసుల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో పాల్గొనేవారుబాలురు 20 సంవత్సరాల వయస్సు కలిగి 70 కిలోల బరువు కలిగి ఉండవలెను. బాలికలు 20 సంవత్సరాల వయసు కలిగి 65 కిలోల లోపు బరువు ఉన్నవారు మాత్రమే పాల్గొనాలని తెలిపారు

## చట్టం అందరికీ సమానమే

### గురుకుల విద్యార్థుల మరణాలపై అరెస్టులేవి

### ఆరు గ్యారెంటీల వాగ్దానాలు తప్పుదోవ

### - బీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి



దేవరుప్పుల డిసెంబర్ 14 (మేజర్ న్యూస్ సూర్య):ఇటీవల పుష్ప -2 మూవీ ప్రీరిలీజ్ హైదరాబాద్ సంధ్య థియేటర్ జరిగింది. అల్లు అర్జున్ అభిమానులు అక్కడికి ఎక్కువ సంఖ్యలో రావడం వల్ల అక్కడ జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ చనిపోయింది దానికి కారణమైన అల్లు అర్జున్ ని అరెస్ట్ చేశారు. మరి గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ వల్ల 48 మంది విద్యార్థులు చనిపోయారు దానికి కారణం ఎవరు సర్కారు ఎవరినీ అరెస్టు చేయలే అని బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి అన్నారు. చట్టం అందరికీ సమానమే అనేది కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల వాగ్దానాలను పక్కన పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఒకరోజు అల్లు అర్జున్, మరొకరోజు మోహన్ బాబు కేసులు అంటూ కాలయాపన చెబుతుందని హెద్దేవ చేశారు.

# చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న ఎరుకల ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలి



### ఎరుకల తెగ ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్

### - దేవరాయ సాయిలు

### ఎరుకల ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు

### తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

### ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి

దేవరుప్పుల డిసెంబర్ 14 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో జరిగిన ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరాయ సాయిలు ఎరుకల ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు మాట్లాడుతూ 2016లో జనగామ జిల్లా ఏర్పడి 8 సంవత్సరాలు కావస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎరుకల తెగ ప్రజలు తీవ్రమైనటువంటి సామాజిక ఆర్థిక వివక్షతకు గురయ్యారని గిరిజన సంక్షేమ పథకాలు కొన్ని తెగలకే పరిమితమై ఎరుకల ప్రజలను పూర్తిగా నిర్లక్ష్యానికి గురి చేశారని జనగామ జిల్లాలో 5000 మంది ఎరుకల జాతి ప్రజలు ఉండగా ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ప్రభుత్వం రూపొందించలేదని గతంలో చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న ఎరుకల తెగ ప్రజలను ప్రభుత్వ నిర్లక్ష్యం చేయడం ద్వారా పారిశ్రామిక ఉత్పత్తుల ద్వారా ఎరుకల ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగిందని ఈ క్రమంలోనే గిరిజన సంక్షేమ శాఖ గిరిజన తెగ ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తున్నటువంటి శాఖ కేవలం అందులో పనిచేసే ఉద్యోగస్తులు బ్రతకడానికి జీతభత్యాలకు ఏసీ రూములకు, ఏసీ కార్లకు గిరిజన సంక్షేమ శాఖ ఉన్నదా అనే విధంగా తయారైందని ఎరుకల తెగ ప్రజలను నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నేటి తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వాలు నిర్లక్ష్యానికి గురి చేశాయని గిరిజన సంక్షేమ శాఖ నుండి ఒక్క ఎరుకల తెగకు ఒక్క సంక్షేమ పథకం లేదని ఉన్న పథకాలను ఎప్పుడో మాయం చేశారని ఈ క్రమంలోనే ఎరుకల తెగ ప్రజలు గ్రామం మండలం జిల్లా సరిహద్దులు దాటి ఇతర పట్టణాలకు వలసలు పోయి జీవించే జీవన పరిస్థితులు ఏర్పడ్డాయని అందుకోసమే ఎరుకల హక్కుల పోరాట సమితి గత ఐదు నెలలుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రతి మండలం ప్రతి గ్రామంలో ఉన్న ఎరుకల తెగ ప్రజల్ని ఏకం చేస్తున్నామని అందులో భాగంగానే దేవురుప్పల మండల కమిటీని త్వరలో ప్రకటిస్తామని తెలియజేయడమైనది అన్నారు. ఎరుకల తెగ ప్రజల సంక్షేమం కోసం ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి నేతృత్వంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను చేపడుతున్నామని వివరించడం జరిగింది. ఎరుకల తెగ ప్రజలారా చైతన్యం కండి మేల్కొనండి హక్కులను సాధించుకునే పోరాటంలో ముందు భాగంలో ఉండండి రాష్ట్ర ప్రభుత్వానికి క్రింది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిమాండ్ చేయడమైనదని అన్నారు. డిమాండ్స్ గతంలో ఆదివాసి మహిళా స్వశక్తి కరుణ యోజన పథకం క్రింద ఎరుకల తెగ మహిళలకు ఉపయోగపడే సంక్షేమ పథకాన్ని వెంటనే అమలుపరచాలి. ఎరుకల తెగ ప్రజల అభివృద్ధి కోసం ఉపయోగపడే ల్యాండ్ పర్చేసింగ్ స్కీమును వెంటనే పునరుద్ధరించాలి. భూమిలేని ప్రతి ఎరుకల కుటుంబానికి మూడెకరాల సాగు భూమిని ఇవ్వాలి. ఏకలవ్య ఫైనాన్స్ కోపరేటివ్ కార్పొరేషన్ వెంటనే ప్రకటించి 1000 కోట్ల బడ్జెట్ ని ఏర్పాటు చేయాలి. చదువుకుని నిరుద్యోగులుగా చిరుద్యోగులుగా జీవిస్తున్న ప్రతి ఎరుకల యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. అనంతరం దేవరుప్పుల మండల కమిటీ సమావేశం జరిగినది. కడవెండి సీతారాంపురం గ్రామంలో ఆదివాసి ఎరుకల నాయకులతో మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎరుకల ఉద్యమ నాయకులు కూతాటి నరసింహా ఎరుకల జిల్లా నాయకులు లింగాల మల్లయ్య ఎరుకల గౌరవ సలహాదారులు దేవరాయ బిక్షపతి ఎరుకల మండల కార్యదర్శి మానుపాటి వెంకటయ్య ఎరుకల మండల నాయకులు మానుపాటి బుగ్గయ్య ఎరుకల మండల నాయకులు కూరాకుల మహేష్ ఎరుకల యువజన నాయకులు కూరాకుల వెంకటయ్య ఎరుకల మానుపాటి యాదయ్య ఎరుకల మానుపాటి రాజు ఎరుకల మానుపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి రావు పూలే బీసీ హాస్టల్ మరియు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

కాజీపేట డిసెంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క నేతృత్వంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కాజీపేటలోని బీసీ బాలుర వసతి గృహం పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పెంచిన 40 శాతం చార్జీల అమలును ప్రారంభించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. అంతేకాకుండా ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి భోజనశాల, తరగతి గదులను పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వసతి గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకు గత 16 సంవత్సరాల నుండి ఉన్నటువంటి కాస్మెటిక్ చార్జీలను 200 % శాతానికి పైగా పెంచడం జరిగిందన్నారు. అలాగే అన్ని వసతి గృహాలు మరియు గురుకుల విద్యాసంస్థలలోని విద్యార్థిని విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత అవసరాలను పేద సామాజిక ఆర్థిక నేపథ్యాల విద్యార్థుల పోషకాహారం అవసరాలను తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించిందన్నారు. ప్రపంచ స్థాయి విద్య మరియు పాఠయేతర మౌలిక సదుపాయాలను అందించడంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ఏర్పాటువంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల అభివృద్ధికై నిబద్ధతను చూపించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏకరీత్యా ఆహార ప్రాణాలికను ఏర్పాటు చేయడం మరియు డైట్ తయారీ సర్వీసింగ్ మేధా డయాలజీ యొక్క ప్రమాణీకరణ చేపట్టి తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మారుమూల వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థల లోని విద్యార్థిని విద్యార్థులకు పౌష్టిక కరమైన రుచికరమైన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. ఈ విధమైన నిబద్ధత భారత దేశంలోనే మొదటిదని ప్రపంచంలోని ఏ దేశంలోనూ ఈ విధమైన కార్యాచరణ చేపట్టడం జరగలేదని నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. స్పోర్ట్స్ లేఅవుట్, కిచెన్ ఫ్లోర్, మేనేజ్మెంట్ ప్రొవిజన్, ప్రోక్యూర్మెంట్ డిస్ట్రిక్ట్ మిషన్స్ తో పాటు డైనింగ్ ఏరియా మేనేజ్మెంట్ ఫుడ్ సర్వీస్ ప్రాక్టీస్ లను ప్రమాణీకరణ వంటివి ఆహార సరఫరా నాణ్యతను నిర్ధారిస్తుంది. ఆహారంలో ఎలాంటి కలుషితం కాకుండా మరియు ఫుడ్



పాయిజనింగ్ వంటివి జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాగిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో 62 వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహమ్మద్ అంకుష్, మాజీ కార్పొరేటర్లు గుంటి కుమారస్వామి, సుంచు అశోక్, సీనియర్ నాయకులు ఆరూరి సాంబయ్య, బి రామకృష్ణ, ఇప్ప శ్రీకాంత్, ఎం వెంకటరాజు, 62వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కుమ్మరి నీలమ్మ, 47 వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజ్గర్, శివరాం, ఓజ్జా కరుణాకర్, క్రాంతి భరత్, ఆరూరి సందీప్, తబ్బు, మధు, సంతోష్, వీరయ్య పాల్గొన్నారు.